# ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపములు

# ANDHRA PRADESH
## LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

OFFICIAL REPORT

★★★

**మంగళవారం, 20 ఫిబ్రవరి, 2001**

**వాల్యూం -- I నంబరు -- 5**

**శకసంవత్సరము - 1922, ఫాల్గుణ - 1**

TUESDAY, THE 20TH FEBRUARY, 2001
VOL-- I -- NO. 5
1 - PHALGUN , 1922 - S.E.

#


శాసనసభ సచివాలయము
పబ్లిక్ గార్డెన్స్
**హైదరాబాదు - 500 004.**

LEGISLATURE SECRETARIAT
PUBLIC GARDENS
HYDERABAD
500 004.


ఆంధ్రప్రదేశ్ శాసనసభ

ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీమతి కె. ప్రతిభా భారతి |
| ఉప సభాపతి | : | శ్రీ కె. చంద్రశేఖరరావు |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ ఎం .వి. కృష్ణారావు |
| | | శ్రీమతి బి. శోభానాగిరెడ్డి |
| | | శ్రీ పి. రాములు |
| | | శ్రీ సి. ముత్యంరెడ్డి |
| | | శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ |
| | | డా.ఆర్. రవీంద్రనాథ్ రెడ్డి |
| కార్యదర్శి | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| సంయుక్త కార్యదర్శులు | : | శ్రీ టి.వి. సత్యనారాయణ |
| | | శ్రీ ఆర్. భాస్కరన్ |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ ఎస్. వి. రామిరెడ్డి |
| | | శ్రీమతి వి. జయకుమారి |
| | | శ్రీమతి ఇందిరాగాంధి |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ పి.కాశిరాజు |
| | | శ్రీ కె. హరినారాయణ రావు |
| | | శ్రీ పి. వెంకటరామారావు |
| | | శ్రీ ఎం .ఎ.సిద్దిఖీ |
| | | శ్రీ ఎస్.ఆర్.సి. నర్సరాజు |
| | | శ్రీ బి. పద్మారెడ్డి |
| | | శ్రీ మహమ్మద్ దావూద్ అలీ |
| | | శ్రీ జి. ఎస్. గోపాలకృష్ణ |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ ఎస్. రాజ సదారామ్ |

## ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
## అధికార నివేదిక

## ( నాల్గవ సమావేశము ః ఐదవరోజు )
## మంగళవారము, 20 ఫిబ్రవరి, 2001
## సభ ఉ. 8 గం.30 ని. లకు ప్రారంభమైనది
## ( గౌ. సభాపతి అధ్యక్షస్థానములో వున్నారు )

### విషయ సూచిక


1. సభా కార్యక్రమము
   వాయిదా తీర్మానముల అనుమతి గురించి

2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

3. జీరో అవర్

4. 2001 – 2002 సం .నకు బడ్జెట్ సమర్పణ

-------------

## సభా కార్యక్రమము
## వాయిదా తీర్మానముల అనుమతి గురించి

శ్రీ డి శ్రీనివాస్ (నిజామాబాద్) ః అధ్యక్షా, నిజామాబాద్ జిల్లా ప్రజలు అల్లకల్లోలం ఐపోతున్నారు . దీనిపై ముఖ్యమంత్రిగారు చాలా సీరియస్‌గా స్పందించాల్సిన అవసరం ఉంది . రేపు 26వ తేది రైల్వే బడ్జెట్ వస్తున్నది .

మేడమ్ స్పీకర్ ః ఇది అసెంబ్లీనా, లోకసభా ?

శ్రీ డి శ్రీనివాస్ ః అసెంబ్లీ, లోకసభ, ప్రపంచం, భారతదేశం అన్ని విషయాలు లింక్ అయి వున్నాయి .

మేడమ్ స్పీకర్ ః ఇది అసెంబ్లీనా, లోకసభా ?

శ్రీ డి శ్రీనివాస్ ః లోకసభ ముఖ్యమంత్రిగారి ఆదేశాల మేరకు నడుస్తున్నది . అందువలన ముఖ్యమంత్రిగారి దృష్టికి మీద్వారా తెస్తున్నాము .

మేడమ్ స్పీకర్ ః మీ ఎంపిలకు చెప్పండి .

డా . పి . శంకర రావు (షాద్‌నగర్)ః రిమోట్ కంట్రోల్ ఇక్కడ వుంది అధ్యక్షా .

శ్రీ ఎం ధర్మారావు (హనుమకొండ) ః అధ్యక్షా, వరంగల్ జిల్లాలో 5 గురు రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు . మంత్రిగారు కూడా దీనిని ఒప్పుకోవడం జరిగింది .

MADAM SPEAKER: The notice for adjournment motion given by Sri D.Srinivas and others regarding gauge conversion from Mutkhed-Bollarum via Nizamabad and new railway line from Peddapally, Karimnagar to Nizamabad and State Government to pursue with Railway Ministry for adequate funds needed for early completion has been disallowed.

The second notice of adjournment motion given by Sri N.Indrasena Reddy and others regarding the suicide of five farmers in Warangal district within two days has also been disallowed.

SRI ASADUDDIN OWAISI (Charminar): It is a very important issue. The State Government should pressurise the Government of India for taking up of those two projects.

మేడమ్ స్పీకర్ ః ఈ రోజు బడ్జెటు . కనీసం ఈ రోజయినా ప్రశ్నోత్తరాల కార్యక్రమం ప్రారంభం చేద్దాము .

శ్రీ డి శ్రీనివాస్ ః నాకేమీ అభ్యంతరం లేదు . తెలంగాణా ప్రాంతంలో ముఖ్యమైన రైల్వేలైన్లు ఇవి .

SRI ASADUDDIN OWAISI: It is the responsibility of the State Government that these two projects are brought to the State.

శ్రీ డి . శ్రీనివాస్ ః గవర్నమెంట్‌ను ఎస్యూరెన్స్ ఇవ్వమనండి .

మేడమ్ స్పీకర్ ః క్వశ్చన్ నెం 1642, మినిస్టర్ ఫర్ హోం

శ్రీ టి . దేవేందర్ గౌడ్ ః మొదటి ప్రశ్నకు సమాధానం అవునండీ, రెండవ ప్రశ్నకు సమాధానం ఈ విషయం ప్రభుత్వ పరిశీ లనలో ఉన్నది .

డా . పి . శంకర రావు ః వారు దేనిపై మాట్లాడుతున్నారు అధ్యక్షా

మేడమ్ స్పీకర్ ః మీరు వింటే కదా అర్థం అవుతుంది . ప్రశ్న నెం 1642 అని చెప్పాను .

SRI ASADUDDIN OWAISI: The Hon'ble Chief Minister is the King-maker, he should pressurise the Central Government and he should get them done.

మేడమ్ స్పీకర్ ః మీరు ఎందుకండీ ప్రతిరోజూ గొడవ చేసేది ? లోకసభకు సంబంధించిన విషయం ఇది . లేకపోతే ఇంకొకఫాంలో వస్తే రండి .

శ్రీ డి . శ్రీనివాస్ : మేడమ్, తెలంగాణాలో ఇవి మెయిన్ రైల్వే లైన్, వీటి గురించి దయచేసి పర్స్యూ చేయాల్సిన అవసరం ఉంది .

మేడమ్ స్పీకర్ : మీరు లెటర్ రాయండి .

శ్రీ డి శ్రీనివాస్ : లెటర్లు చాలా రాశామమ్మా .

MADAM SPEAKER: How can I allow? You are a senior Member, please tell me.

డా . పి . శంకర రావు : దీనిమీద గవర్నమెంట్ స్టాండ్ ఏమిటో చెప్పమనండి మేడమ్

MADAM SPEAKER: I do not allow any body to speak in this regard.

శ్రీ డి శ్రీనివాస్ : తెలంగాణా ప్రజలకు సంబంధించిన విషయం అధ్యక్షా .

మేడమ్ స్పీకర్ : సమయం వృధా అవుతోంది . 9 . 30 తరువాత క్వశ్చన్ అవర్ క్లోజ్ చేస్తాను . సింగిల్ సప్లిమెంటరీ కూడా రాదు .

శ్రీ డి . శ్రీనివాస్ : మీరు కూడా ఒక చక్కనిమాట వారికి చెప్పండి అధ్యక్షా .

శ్రీ కె . ఆర్ సురేష్‌రెడ్డి (బాలకొండ) : దీనిపై మీ ప్రభుత్వం ఏమి చేస్తున్నదో చెప్పమనండి .

శ్రీ డి శ్రీనివాస్ : ఇది కేవలం కాంగ్రెస్ వారికి సంబంధించిన వ్యవహారం కాదు .

శ్రీ జి బుచ్చయ్య చౌదరి (రాజమండ్రి): దీనికి పార్లమెంటు సభ్యులు వున్నారు . వారు అడుగుతారు .

శ్రీ డి శ్రీనివాస్ : మీకెందుకండి ఆవేదన ?

డా . పి . శంకర రావు : ప్రభుత్వాన్ని సమాధానం చెప్పమనండి . మీరు ప్రభుత్వంలో లేనే లేరు . మీకు ఎందుకండీ ఆవేదన ?

శ్రీ డి శ్రీనివాస్ : హోం మంత్రిగారు లేస్తే వారి నియోజకవర్గం పరిధిలోకి కూడా వస్తుంది కాబట్టి తప్పకుండా ప్రభుత్వం టేకప్ చేస్తుందని చెబుతారనుకుంటే వారు చెప్పలేదు . ముఖ్యమంత్రిగారిని పర్స్యూ చేయమని కోరడం కూడా తప్పా ? ఇంతమంది మంత్రులు వున్నారు ప్రతిదానికీ విప్‌లే ఎందుకు మాట్లాడుతారు అధ్యక్షా ?

మేడమ్ స్పీకర్ : మీరు రోజు ఇట్లా చేస్తే ఎట్లా ? శ్రీనివాస్‌గారూ మీరు సీనియర్ సభ్యులు . ఇప్పటికి 10 నిముషాలు అయింది . ప్రతిరోజూ ఇదే సంగతంటే ఎలా ?

శ్రీ డి శ్రీనివాస్ ః మాకు డిస్కషన్‌కు టైం ఇవ్వండి .

మేడమ్ స్పీకర్ ః మీరు ఇంకొక ఫాంలో రండి , ఐ రీజీజూజ్మాఁరుఝజ్బీ జ్టీ.

శ్రీ డి శ్రీనివాస్ ః మీరు కన్సిడర్ చేస్తామని చెప్పండి .

మేడమ్ స్పీకర్ ః అన్నీ రేపే చేయాలంటే ఎలా అవుతుంది ?

శ్రీ డి శ్రీనివాస్ ః మీరు మా ఆవేదనను అర్థం చేసుకోండి .

మేడమ్ స్పీకర్ ః మీ ఆవేదన మాకు అర్థం అయింది . దయచేసి వినండి లోకసభకు సంబంధించిన ఇస్యూ అసెంబ్లీలో అడిగితే ఎట్లా ? రెండవది. మీరు ఇంకొక ఫాంలో వస్తే తప్పకుండా కన్సిడర్ చేస్తానని చెబుతున్నా వినకపోతే ఎట్లా ?

శ్రీ డి శ్రీనివాస్ ః 26వ తేదీ రైల్వే బడ్జెట్ వుంది కనుక ఇమీడియట్‌గా స్టేట్‌మెంట్ ఇవ్వాల్సిన అవసరం ఉంది .

శ్రీ టి దేవేందర్ గౌడ్ ః శ్రీనివాస్‌గారూ, మూడవసారి చెబుతున్నాను . దయచేసి కూర్చోండి ప్రశ్నకు సమాధానం చెబుతాను .

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు
## వరంగల్‌లో పోలీసు కమీషనరేట్‌ను ఏర్పాటుచేయుట

ప్రశ్న నెం.31 (1642– క్యూ)

సర్వశ్రీ ఎం . ధర్మారావు, బి . సారయ్య(వరంగల్): గౌరవనీయులైన హోంశాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ?

అ) వరంగల్లులో పోలీసు కమీషనరేట్‌ను ఏర్పాటు చేసేందుకు ఏదైనా ప్రతిపాదన ఉందా ?

ఆ) అయితే, ప్రస్తుతం అది ఏ దశలో ఉంది ?

హోం శాఖ మంత్రి ( శ్రీ టి . దేవేందర్ గౌడ్)

అ) అవునండీ

ఆ) ఈ విషయం ప్రభుత్వ పరిశీలనలో ఉంది .

శ్రీ ఎం ధర్మారావు ః అధ్యక్షా, రాష్ట్రప్రభుత్వం జనాభా ప్రాతిపదిక మీద పెద్ద పెద్ద నగరాలలో పోలీసు కమీషనరేట్‌లను ఏర్పాటు చేస్తున్న విషయాన్ని 1986 లో ప్రతిపాదించడం జరిగింది . వరంగల్ పట్టణ జనాభా 8 లక్షలు దాటిన సందర్భంగా

శాంతిభద్రతలు, వివిధ సమస్యల విషయంలో పోలీసు యంత్రాంగం, పోలీసు కమీషనరేట్ ఆవశ్యకత ఎంతైనా ఉందని చెప్పడం జరిగింది . ప్రభుత్వం ప్రకటించిన దానికి కట్టుబడి ఉందా ? తక్షణమే పోలీసు కమీషనరేట్ ఏర్పాటు చేసేందుకు సంసిద్ధత ప్రకటిస్తుందా ? ఇది ఎప్పటిలోగా సాధ్యమవుతుంది ? ఎప్పటిలోగా ఏర్పాటు చేస్తారనే విషయం హోంమంత్రిగారు తెలియజేయాల్సిందిగా కోరుతున్నాను .

ఉ.8.40

శ్రీ టి.దేవేందర్ గౌడ్ : మేడమ్ స్పీకర్, 1995లో ప్రభుత్వానికి ఈ ప్రతిపాదన వచ్చింది, అది సాధ్యం కాదని చెప్పడం జరిగింది. మళ్లీ ఫ్రెష్ ప్రపోజల్ పంపించమని చెప్పడం జరిగింది. ఆ విధంగా తరువాత గవర్నమెంట్‌కు ప్రపోజల్ వచ్చింది. It is under consideration of the Government.

శ్రీ బి.సారయ్య : అధ్యక్షా, మాజీ హోం శాఖామంత్రిగారైన కీ.శే.మాధవ రెడ్డిగారు మా జిల్లాకు వచ్చిన సందర్భంలో ఈ ప్రపోజల్‌ను తప్పకుండా చూస్తామని చెప్పడం జరిగింది. గౌరవ ముఖ్యమంత్రిగారు ప్రమాణ స్వీకారం చేసిన తరువాత వరంగల్లు నగరానికి పోలీసు కమీషనరేటును ఇస్తామని ప్రకటించడం జరిగింది. వరంగల్లు జిల్లాకు ఒక ప్రత్యేకత వుంది. తెలంగాణాలో హైదరాబాదు తరువాత వరంగల్లు ప్రాముఖ్యత కలిగిన నగరం. వరంగల్లు మునిసిపాలిటీ పెద్ద మునిసిపాలిటీ. అక్కడ ఎన్నో విద్యా సంస్థలున్నాయి. మహిళలపై అత్యాచారాలు పెరిగి, శాంతి భద్రతలు క్షీణిస్తున్న దృష్ట్యా అక్కడ కమీషనరేట్‌ను ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రిగారు ప్రకటించడం జరిగింది. అక్కడ మహిళలకు ఒక పోలీసు స్టేషన్ కూడా లేదు. మహిళాభ్యుదయం గురించి, మహిళా సంక్షేమం గురించి మన ముఖ్యమంత్రిగారు ప్రతి సందర్భంలోనూ మాట్లాడుతూ వుంటారు. మహిళల రక్షణ కోసం వరంగల్లులో ఇప్పుడు కేవలం 50 మంది పోలీసు కానిస్టేబుల్స్ మాత్రమే వున్నారు.

వరంగల్లు, కాజీపేట పరిధిలో గణపువరం, ధర్మసాగరం, గీసుకొండ, ఆత్మకూరు పోలీసు స్టేషన్లున్నాయి. అందువల్ల వరంగల్లులో పోలీసు కమీషనరేటును ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. ప్రభుత్వం ఎందుకు నిర్లక్ష్యం చేస్తోందో తెలియడం లేదు. పోనీ ఆర్థిక ఇబ్బందులేమైనా వున్నాయా అంటే, వేలాది కోట్ల రూపాయలు ప్రపంచబ్యాంకునుంచి వస్తున్నాయి. అందుచేత వెంటనే అక్కడ కమీషనరేటును ఏర్పాటు చేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఇ.దయాకర రావు (వరదన్నపేట): మేడమ్ స్పీకర్, వరంగల్లులో కమీషనరేటును ఎప్పుడో ప్రారంభించాల్సి వుంది. తెలంగాణాలో అది అతి పెద్ద పట్టణం. గతంలో సి.ఎం.గారు వరంగల్ వచ్చినపుడు మేము రిప్రజెంట్ చేసాము. వారు సర్వే చేయించడం కూడా జరిగింది. అయితే తగినంత పాపులేషన్ లేక ఆ ప్రపోజల్‌ను రిజెక్ట్ చేయడం జరిగింది. వరంగల్లుకు హోం మినిస్టర్‌గారు వచ్చినపుడు శ్రీహరి గారు, మా ఎం.పి.లు, ఎం.ఎల్.ఎ.లు అందరూ రిప్రజెంట్ చేయడం జరిగింది. వారు పరిశీలిస్తామని చెప్పడం కూడా జరిగింది. వారు 'పరిశీలిస్తాము' అనే మాటను తీసివేసి 'తప్పకుండా ఇస్తాము' అనే హామీని ఇవ్వాలి. ఎప్పటిలోగా చేస్తారో చెప్పాలి.

ఇప్పుడు అక్కడ పాపులేషన్ కూడా వుంది. గణపువరం, గీసుకొండ, ధర్మసాగరం, పోలీసు స్టేషన్లను కలిపితే, మనకు అవసరమైనంత పాపులేషన్ వస్తుంది. తెలంగాణాలో పెద్ద ప్రాంతమైన వరంగల్ పట్టణానికి కమీషనరేట్‌ను ఇవ్వవలసిందిగా నేను కోరుతున్నాను. 100 ఎకరాల ల్యాండ్‌ను యానిమల్ హజ్బెండరీ వారు ఇవ్వడం జరిగింది. దానిని రూరల్‌కు ఉపయోగించుకుని, ఇప్పుడు వున్న ఆఫీసును కమీషనరేట్ కార్యాలయానికి వాడుకున్నట్లయితే చాలా లాభం జరుగుతుంది. మీకు డబ్బు ఇబ్బంది కూడా వుండదు. తప్పకుండా కమీషనరేట్‌ను ఇస్తామని హోమ్ మినిస్టర్‌గారు ప్రకటించాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ టి.దేవేందర్ గౌడ్ : మేడమ్ స్పీకర్, గౌరవ శాసన సభ్యులు తెలియజేసినట్లుగా, గతంలో కూడా ఈ ప్రపోజల్ వచ్చింది. అయితే, కమీషనరేట్‌ను ఏర్పాటు చేయడానికి కొన్ని మినిమమ్ రిక్వైర్‌మెంట్స్ అక్కడ వుండాలి. అదే విధంగా అక్కడ 10 లక్షల మంది జనాభా వుండాలి. ఆ విధంగా లేని కారణంగా వరంగల్ నగరంలో కమీషనరేట్‌ను ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదనను రిజక్ట్ చేయడం జరిగింది. ఇంతకుముందు గౌరవ శాసన సభ్యులు చెప్పినట్లుగా, నేను మొన్న వరంగల్‌కు వెళ్లినపుడు పార్లమెంట్ సభ్యులు, శాసన సభ్యులు, అందరూ యునానిమస్‌గా కమీషనరేట్ కావాలని అడిగినపుడు నేను ఆ చుట్టు ప్రక్కల వుండే పోలీసు స్టేషన్ల పరిధిలోని జనాభాను కలుపుకుంటే, 10 లక్షల పాప్యులేషన్ క్రైటీరియాను పూర్తి చేయవచ్చుననే ఉద్దేశ్యంతో వారినుంచి ఫ్రెష్ ప్రపోజల్ తీసుకోవడం జరిగింది. మడికొండ, ధర్మసాగరం, గీసుకొండ, హసన్‌పర్తి, వర్ధన్నపేట వగైరా పోలీసు స్టేషన్ల పరిధిలోని పాప్యులేషన్‌ను మనం కలుపుకోవచ్చు. ఆ కార్యక్రమం కంప్లీట్ కాగానే గౌరవ ముఖ్యమంత్రిగారు ప్రామిస్ చేసిన విధంగా అక్కడ కమీషనరేట్‌ను స్టార్ట్ చేస్తాము. గౌరవ శాసన సభ్యులకు ఎటువంటి అనుమానం అక్కరలేదు. We will keep up that promise.

## గిరిజన సంక్షేమ పాఠ శాలలో పనిచేసే ఉపాధ్యాయుల కోసం గృహాల నిర్మాణం

ప్రశ్న నెం.(32)1571

సర్వశ్రీ సీతంశెట్టి వెంకటేశ్వర రావు(ఎల్లవరం), రమేష్ రాథోడ్(ఖానాపూర్), ఆర్.పి.భంజ్ దేవ్(సాలూర్), గద్దె బాబూరావు(చీపురుపల్లి), కె.జయరామ్(సింగనమల), పల్లె రఘునాథ రెడ్డి(నల్లమడ), ఎం.వి.వి.సత్యనారాయణ(చింతపల్లి), ఎస్.చంద్రమోహన్ రెడ్డి(సర్వేపల్లి), కొండబాల కోటేశ్వర రావు(మధిర), శ్రీమతి ఆర్.శోభ(మదనపల్లె) గౌరవనీయులైన గిరిజన సంక్షేమ శాఖా మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

(అ) గిరిజన సంక్షేమ పాఠశాలల్లో పని చేస్తున్న ఉపాధ్యాయులకు నివాస క్వార్టర్లను నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించిన మాట వాస్తవమేనా?

(ఆ) అయితే, క్వార్టర్ల నిర్మాణాన్ని ఎప్పటిలోగా పూర్తి చేసి అప్పగిస్తారు

గిరిజన సంక్షేమ శాఖా మంత్రి (శ్రీమతి ఎం.మణికుమారి)

(అ) అవునండి

(ఆ) గిరిజన సంక్షేమ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు నివాస క్వార్టర్లను నిధుల లభ్యతను ఆధారంగా చేసుకుని నిరంతర ప్రాతిపదికన నిర్మించడం జరుగుతున్నది.

శ్రీ శీతంశెట్టి వెంకటేశ్వర రావు : అధ్యక్షా, రాష్ట్రంలో గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో ఉపాధ్యాయులకు వసతి సదుపాయం లేనందువల్ల వారు బయట ప్రాంతాలనుంచి వచ్చి పనిచేయడం జరుగుతోంది. అందువల్ల అక్కడ గృహాలను నిర్మించవలసిన అవసరం వుంది. రాష్ట్రం మొత్తం మీద ఆశ్రమ పాఠశాలల్లో ఎన్ని గృహాలను నిర్మిస్తున్నారు?

ఆశ్రమ పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయేతరులు ఎంతమంది వున్నారు, వారికి కూడా గృహాలను నిర్మిస్తున్నారా? నిర్మాణం ప్రారంభించబడి అసంపూర్తిగా వున్న గృహాలు ఏమైనా వుంటే, వాటిని ఎప్పటిలోగా పూర్తి చేస్తారు?

శ్రీ రమేష్ రాథోడ్ : అధ్యక్షా, ఆశ్రమ పాఠశాలల్లోని విద్యార్థులకు త్రాగడానికి నీటి సౌకర్యం లేని ఆశ్రమ పాఠశాలలు ఎన్ని, వాటికి ఎప్పటిలోగా ఆ సదుపాయాన్ని కలుగజేస్తారు? అంతే కాకుండా ఆశ్రమ పాఠశాలల్లో వంట గదులు, మరుగుదొడ్లు వంటి కనీస సదుపాయాలు లేని పరిస్థితి కూడా వుంది, వాటిని ఎప్పటిలోగా కల్పిస్తారు? ఆశ్రమ పాఠశాలల్లో పిల్లలకు బెడ్ షీట్స్, ప్లేట్స్ కూడా సప్లయ్ చేయడం లేదు, వాటిని ఎప్పటిలోగా సప్లయ్ చేస్తారు?

శ్రీ గద్దె బాబూ రావు : అధ్యక్షా, రాష్ట్రంలో గిరిజన సంక్షేమ పాఠశాలలు ఎన్ని వున్నాయి? తరువాత, అక్కడ పనిచేసే ఉపాధ్యాయులు కాని, ఉపాధ్యాయేతర సిబ్బంది కాని, వారి పిల్లల సౌకర్యార్థం పట్టణాలలో వుంటూ, వారానికి 3, 4 రోజులు మాత్రమే వస్తున్నట్లుగా తెలిసింది. వారి కోసం వసతి గృహాలను ఏర్పాటు చేసే ప్రతిపాదనను ఎప్పుడు పెట్టారు? ఉన్న గిరిజన సంక్షేమ పాఠశాలల్లో ఇప్పటి వరకు ఎన్నిటిలో క్వార్టర్స్‌ను కట్టడం మొదలు పెట్టారు, ఎన్నిటిలో పూర్తయ్యాయి, ఆ క్వార్టర్స్‌లో ఎవరు వుంటున్నారు? పాడేరులో క్వార్టర్స్ కట్టి, నిరుపయోగంగా వుండడంవల్ల అవి కొంతవరకు పాడైపోవడం జరిగింది. అందువల్ల మీరు వెంటనే చర్య తీసుకుని, ఉపాధ్యాయులు హెడ్‌క్వార్టర్స్‌లోని స్కూల్స్‌లోనే వుండే ఏర్పాటు చేస్తారా? అలా చేయకపోయినట్లయితే, అక్కడ విద్యార్థులకు ఏమాత్రం వుపయోగం వుండదు.

SMT. R.SHOBHA: Respected Madam Speaker, through you, I would like to know from the Minister for Tribal Welfare that as to what is the estimate for the construction of the residential quarters in the tribal welfare schools and whether all the tribal welfare schools are getting this provision of construction of residential quarters. Further, what is the total outlay for the construction of the residential quarters for all the schools in our state? Finally, I request that residential quarters have to be constructed for the Class IV employees also. Thank you.

ఉ.8.50

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి: ఇప్పుడున్న రెసిడెన్షియల్ స్కూల్స్ పర్టికులర్‌గా ట్రైబల్ స్కూల్స్‌లో బాలికలు ఉన్నచోట్ల టీచర్స్ ఉండడం చాలా ముఖ్యమయినది. దాని వల్ల విద్యార్థులకు కాన్ఫిడెన్స్ పెరుగుతుంది. అక్కడున్న అట్మాస్ఫియర్ బిల్డప్ అవుతుంది. ఈనాడు ఒక సంఘటన గురించి ఆంధ్ర ప్రభ పేపర్లో వచ్చింది. అక్కడ వారికి కరెంటు మొదలయినవి లేనందువల్లబాలికలు ఇబ్బందిపాలయ్యారు. రాత్రి చిరుతపులి బాలికల హాస్టల్‌లో ప్రవేశించి గాండ్రిస్తూ ఉండి పరిగెత్తిపోయే సంఘటన ఈనాడు పేపర్లో వచ్చింది. ఈనాడు ఎన్నో హస్టళ్లలో ఎలక్ట్రిసిటి, కాంపౌండ్‌వాల్ లేకపోవడం, సరయిన కనీస సదుపాయాలు లేకపోవడం జరుగుతోంది. అటువంటి వాటికి ఎలక్ట్రిసిటి సదుపాయం, కాంపౌండ్‌వాల్ కట్టించడం జరుగుతుందా చెప్పమనండి.

శ్రీ సున్నం రాజయ్య(భద్రాచలం): ఇప్పుడు ఆశ్రమ పాఠశాలల్లో పని చేస్తున్న ఉపాధ్యాయులు ఇతర ప్రాంతాల నుండి వస్తున్నారు. వారికి అక్కడె నివాసం లేనందువల్ల ఈ ఇబ్బందులు. ఆశ్రమ పాఠశాలల్లో కరెంటు, ప్రహరీగోడలు లేవు. మా నియోజకవర్గంలో గోరారం, పెద్ద మడిచెర్లలో పాఠశాలలు 18, 20 సంవత్సరాల నుండి ఉన్నా అక్కడ కరెంటు, ప్రహరి గోడ లేవు. కాబట్టి ఎన్నో ఇబ్బందులను వారు ఎదుర్కోవలసి వస్తోంది. టీచర్స్ క్వార్టర్స్ ఎప్పటిలోగా పూర్తి చేస్తారు. ఈ విషయంలో మంత్రిగారు సమాధానం చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి(మడకసిర)ః రాష్ట్రంలో ఉన్న వేలాది రెసిడెన్షియల్ హాస్టల్స్‌లో, మిగిలిన వాటిలో ప్రభుత్వ భవనాలు ఉండి వార్డన్స్, మ్యాట్రన్స్‌కి క్వార్టర్స్ కట్టించినా కూడా వారు అక్కడ ఉండడం లేదు. ప్రభుత్వం కూడా పదే పదే ఏ ఊళ్లో పని చేసేవారు ఆ ఊళ్లోనే ఉండాలని చెబుతోంది. కాని నూటికి 99 శాతం వరకూ ఇలా లేరు. తాలూకా, మండల, జిల్లా హెడ్‌క్వార్టర్స్‌లో వారి కుటుంబాలను పెట్టుకొని పదిహేను రోజులకొకసారో, నెలకొకసారో పాఠశాలకు రావడం జరుగుతోంది. పాఠశాలలో అన్నీ కూడా హాస్టల్ కుక్ చూసుకోవడం జరుగుతోంది. ఈ విషయంలో ప్రభుత్వం ఖచ్చితమయిన చ ర్యలు తీసుకోవడానికి తయారుగా ఉందా? అసలు ఈ విషయం ప్రభుత్వం దృష్టికి వచ్చిందా? వార్డన్స్, మ్యాట్రన్స్ సదరు హాస్టల్‌లో, క్వార్టర్స్‌లో లేకపోతే అక్కడే ఉండే విధంగా ఏమయినా చర్యలు తీసుకుంటారా?

శ్రీమతి ఎమ్. మణికుమారిః గౌరవ సభ్యులు అడిగిన విధంగా, ఆంధ్రప్రదేశ్‌లోనిఆశ్రమ పాఠశాలల్లో మొత్తం 4415 మంది టీచర్స్ పని చేస్తున్నారు. క్వార్టర్స్ విషయం చూసినట్లయితే 1,172 నిర్మించడం జరిగింది. మిగిలిన క్వార్టర్స్ నిధుల కేటాయింపు మేరకు సంవత్సరానికి కొన్ని చొప్పున పూర్తి చేయడం జరుతుంది. ప్రస్తుతానికి 66 క్వార్టర్స్ డిసెంబర్ చివరవరకు పూర్తి చేయడం జరుగుతుంది. కాంపౌండ్‌వాల్ లేని హాస్టల్స్ కొన్ని ఉన్నాయి. ప్రత్యేకంగా బాలికల హాస్టల్స్‌కి కాంపౌండ్‌వాల్‌ని నిర్మించడానికి ప్రియారిటిని ఇవ్వడం జరుగుతోంది. ఒక క్వార్టర్‌కి ఎంత ఖరీదని సభ్యురాలు శ్రీమతి శోభగారు అడిగారు. ఒక్క గృ హం నిర్మించడానికి రు. 3.50 లక్షలు అవుతుంది.

మేడమ్ స్పీకర్ః క్వశ్చన్ నెంః1322

శ్రీ ఎన్. రఘువీరారెడ్డిః నేను అడిగినదానికి సమాధానం చెప్పలేదు.....

మేడమ్ స్పీకర్ః క్వశ్చన్‌కి సంబంధించి మీరు అడిగితే మంత్రిగారు సమాధానం చెబుతారు. కన్‌స్ట్రక్షన్ ఆఫ్ హాస్టల్స్ కాకుండా వేరేది అడిగితె ఎలా?

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి ః అధ్యక్షా, మీరు మంత్రిగా చేశారు,మీకు బాగా తెలుసు.......

మేడమ్ స్పీకర్ః మీరు కూడా మంత్రిగా చేశారు. మీకు కూడా బాగా తెలుసు..... క్వశ్చన్ నెంః1322

## ప్రకృతి వైపరీత్యాలపై సమాచార సేకరణకై రిమోట్ సెన్సింగ్ ఏజెన్సీ

L.A.Q.No.32(1322 )

Sarvasri Y.S.Rajasekhara Reddy(Pulivendula), J.C.Diwakar Reddy(Tadipathri),M.V.Mysoora Reddy (Kamalapuram), N.Raghuveera Reddy, Kanna Lakshmi Narayana(Pedakuapadu), K.R.Suresh Reddy, G.Venkata Reddy(Duggirala), N. Indrasena Reddy and K.Lakshman(Masheerabad) : Will the Hon'be Minister for Finance & Legislative Affairs be pleased to state

(a) whether it is a fact that the A.P.Remote Sensing Agency with the permission of the State Government has entered into an agreement for utilising the most powerful Satellite "IKONOS" of Space Imaging Corporation of America for obtaining data of Natural Calamities;

(b) If so, the nature of the agreement entered into and the advance paid so far to the said agency;

(c) whether the permission of the Government of India has been obtained before entering into the said agreement;

(d) If so, the stage at which the matter stands at present?

MINISTER FOR FINANCE & LELGISLATIVE AFFAIRS (SRI Y.RAMAKRISHNUDU):

(a) Yes, Sir.

(b) Yes, Sir. The A.P. State Remote Sensing Application Centre has entered into an agreement with the Space Imaging Corporation, USA on 26th August, 1999 on behalf of the State Government to procure one meter resolution satellite data at a cost of Rs.480.24 lakhs for 960 kilometers of the State's coast line with 20 kilometer width to be used for the Hazard Mitigation Studies under the Andhra Pradesh Hazard Mitigation and Emergency Cyclone Recovery Project. An amount of Rs.48.02 lakhs have been paid as advance which is 10 per cent of the total value of the agreement.

(c) No, Sir. However, the data is being acquired now through the Department of Space, Government of India.

(d) The State Government has approached the Deplartment of Space for procuring the data from the Space Imaging Corporation and handed over the same to the State Government through the ANTRIX Corporation under their control which has been subsequently appointed as the sole distributing agency for the above data in India. Accordingly, a further instalment of Rs.260 lakhs has been paid to the ANTRIX Corporation for the procurement of the above data. The data will be handed over to the State Government by the ANTRIX Corporation after necxessary scrutiny and verification by the National Remote Sensing Agency. The delivery of the above data is awaited.

శ్రీ జె.సి. దివాకరరెడ్డిః అధ్యక్షా, ఈ ఒప్పందం చూస్తే, ప్రభుత్వానికి ఎక్కడా, ఏ విషయంలోనూ ముందు చూపు లేదనేది స్పష్టమవుతుంది. ఈ ముందు చూపు లేని కారణంగా ప్రభుత్వం ఇప్పటికే ఎన్నెన్నో కార్యక్రమాలను వదిలిపెట్టింది. పురిటిలోనే సంధి కొట్టారు. ' రోషని'అని ఎన్నెన్నో పథకాలు పెట్టారు. ఏదీ కూడా సక్సెస్ కాలేదు. ముందు చూపు లేదు. స్పష్టంగా తెలుసు. ఇది భారత ప్రభుత్వం క్రిందకు వస్తుంది. డిఫెన్స్ అబ్జక్షన్స్ వస్తాయనీ తెలుసు. ఇదంతా కూడా ఈ ప్రభుత్వం ఎందుకు చేసిందంటె, 1999 నవంబర్‌లో ఎన్నికలు వస్తాయనీ, కాబట్టి దానికన్నా ముందే ఈ రాష్ట్రాన్ని ముందుకు తీసుకువెళతాము, ఇన్ని ప్రాజెక్టులు చేస్తున్నామని చెప్పే కార్యక్రమంతప్ప మరొకటి కాదు. ఇప్పటికే రు. 3 కోట్ల 8 లక్షలు ఖర్చు పెట్టడం జరిగింది. ఈనాటికీ పర్మిషన్ రాలేదు. ఈ విధంగా ఖర్చు పెడుతూ, ధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారు. అందువల్లే ఈనాడు ప్రభుత్వం అప్పులలో కూరుకుపోయింది. బయటి నుండి తెచ్చిన డబ్బు వడ్డీలకె సరిపోతోందని ముఖ్యమంత్రిగారు చెబుతూ ఉంటారు. పరిస్థితి ఈ విధంగా ఉంది. ఇప్పటికయినా ఈ విషయమై ఏమయినా ప్రయత్నం చేసిందా? కేంద్ర ప్రభుత్వంలోని డిఫెన్స్‌వారితో మాట్లాడి పర్మిషన్ తెచ్చుకున్నారా? దీని వల్ల రాబోయే రోజులలో వచ్చే ఉపయోగం ఏమిటో దయచేసి చెప్పాలి.

శ్రీ వై. రామకృష్ణుడుః ప్రశ్న శాటలైట్ స్పేస్‌కి సంబంధించినది. అయితె దివాకరరెడ్డిగారు రోష్ని పథకం నుండి అప్పుల వరకూ వెళ్లారు. దానినిబట్టే తెలుస్తుంది. అది వారి విజ్ఞతకే వదులుతాను.....

శ్రీ జె.సి. దివాకరరెడ్డిః ఎందుకు చెప్పవలసి వచ్చిందంటే, వరల్డ్ బ్యాంక్ వారి నుండి అప్పు తెచ్చారు కాబట్టి చెప్పవలసి వచ్చింది.....

శ్రీ వై. రామకృష్ణుడుః  సబ్జెక్ట్ ఒకటి, మాట్లాడింది ఒకటి.  బడ్జెట్‌లో అన్ని డిటేల్స్ మాట్లాడవచ్చు. ఈ ప్రభుత్వానికి ముందుచూపు లేదని మాట్లాడారు.  న్యాచురల్ కెలామిటిస్ వచ్చే సంధర్భాలలో , అప్పుడు జరిగే డ్యామేజ్ సదరు ప్రాంతాలకు జరగకుండా ఉండాలనే ఉద్దేశ్యంతో, ఒకవేళ జరగబోయే సంధర్భంలో చాలా తక్కువ లైఫ్స్ కోల్పోయే పరిస్థితులకు, ప్రమాదాలు తక్కువగా జరిగే పరిస్థితికి కావలసిన నిర్ణయాలు తీసుకునే విధంగా ఈ టెక్నాలజీని ఉపయోగించుకునే విధంగా ఈ ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని మొదలుపెట్టడం జరిగింది.  మధ్యలో సమస్య వచ్చింది కాబట్టి గవర్నమెంట్ ఆఫ్ ఇండియాని, స్పేస్ డిపార్ట్‌మెంట్‌లోని సదరు ఏజెన్సీని అప్రోచ్ అయ్యాము.  కొంతవరకూ పేమెంట్ చేయడం జరిగింది.  ఆ ఏజెన్సీ వారు త్వరగా ఫైనలైజ్ చేస్తున్నారు.  శాటలైట్ డాటా వచ్చిన తరువాత కోస్టల్ బెల్ట్ హజార్డ్స్‌కి సంబంధించి, సైక్లోన్, న్యాచురల్ క్యాలమిటిస్‌కి సంబంధించి పడుతున్న ఇబ్బందులను భవిష్యత్తులో లేకుండా చేయాలనే ఉద్దేశ్యంతో , ఆ ఇబ్బందులకు గురి కాకుండా ప్రజలను కాపాడాలనే ఉద్ధేశ్యంతో ఈ డాటాతో వన్ మీటర్  రిమోట్ రెజల్యూషన్‌ని ఉపయోగించుకున్నట్లయితే, స్పెసిఫిక్‌గా ఐడెంటిఫై చేయవచ్చు.  ప్రికాషనరి మెషర్ కోసం ముందు చూపుతో ఈ ప్రయత్నం రాష్ట్ర ప్రభుత్వం చేసిందే తప్ప మరొకటి కాదు.  రాష్ట్ర పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని చేయడం జరిగింది.  రాష్ట్ర ప్రభుత్వానికి ముందు చూపు ఉంది.  కాబట్టే విజన్ 2020 తయారుచేసుకున్నాము.  దానిలో కొంత మందికయినా విజన్ వస్తే బాగుంటుంది.

ఉ. 9.00

డా.ఎమ్.వి.మైసూరారెడ్డి :-  అధ్యక్షా,  కొండ నాలుకకు మందు వేస్తే ఉన్న  నాలుక పోయిందన్న చందంలో ఈ అగ్రిమెంటు సమస్య ఉంది.  ప్రభుత్వానికి ముందు చూపు ఉంటే మంచిది.  ప్రకృతి వైపరీత్యాలతో ఇబ్బంది పడే ప్రాంతాలను రక్షించడానికి  కొన్ని ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవడం నిమిత్తం అగ్రిమెంట్ చేసుకోవడం బాగానే ఉంది.  ఇతర దేశాలకు సంబంధించిన సంస్థలతో ఒప్పందం చేసుకోవాలంటే,  వాటికి సంబంధించిన అంశాలు  ఫస్ట్ షెడ్యూలు లో ఉన్నాయి.  నేను వీటి గురించి చెప్పాల్సిన అవసరం లేదు.  7th Schedule 11th item - Diplomatic Consular and Trade Representations  యూనియన్ లిస్ట్‌లో ఉన్నాయి.  యూనియన్ లిస్ట్‌లో ఉన్నప్పుడు కేంద్ర ప్రభుత్వానికి ఈ సమాచారం చెప్పాలనే విషయం ముందు చూపుందని చెప్పుకొనే ఈ ప్రభుత్వానికి, అధికార యంత్రాంగానికి తెలియదా? కేంద్ర ప్రభుత్వానికి తెలియనీయకుండా ఎందుకు అగ్రిమెంట్ అయ్యారు.  రిమోట్ సిన్సింగ్ చేసినప్పుడు తీర ప్రాంతాలే కాకుండా, భారత దేశం లోనిఇతర ప్రాంతాలను తీయడానికి అవకాశం ఉంది.  హైదరాబాద్  పట్టణములో చాలా డిఫెన్స్ ఇన్‌స్టలేషన్స్ ఉన్నాయి.  ఈ సమాచారం అంతా అందే అవకాశం ఉంది.  మీరు 'ఐకాన్స్'  అనే సంస్థతో అగ్రిమెంటు ఎంటరయ్యారు.  వారి చేతికి సమాచా రం అందిన తరువాత,  వారు ఎవరికైనా ఆ సమాచారాన్ని అందించవచ్చని, వారి ఇష్ట ప్రకారము చేసుకొనే విధంగా  ఒక క్లాజ్ ఉందని విన్నాము.  వారు భారతదేశానికి  సంబంధించిన డిఫెన్స్ మరియు రక్షణ సమాచారాన్ని ఇతర దేశాలకు అందజేసే సమస్య ఉంది. శత్రు దేశాలకు, అసాంఘీక శక్తులకు సమాచారాన్ని అందిస్తే భారతదేశ  సమగ్రతకు దెబ్బతగులుతుంది.

(అంతరాయం )

కేంద్ర ప్రభుత్వంతో  ముందు పర్మిషన్ తీసుకోలేదని మంత్రి గారు అంగీకరించారు.  భారతదేశ రక్షణకు సంబంధించిన వ్యవహారాలు అందులో ఉన్నాయి.  కాబట్టి, ఆ సంస్థతో కుదుర్చుకొన్న ఒప్పందపుపూర్తి వివరాలు, నియమ నిబంధనలు ఈ సభముందు ఉంచుతారా  లేదా  తెలియజేయాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు :-  అధ్యక్షా, మైసూరారెడ్డి గారు దేశ సమగ్రత, సీక్రెసీ గురించి మాట్లాడుతుంటే నాకు అనుమానము వచ్చి నేను మధ్యలో మాట్లాడుతున్నాను.  టెక్నాలజీ బాగా అభివృద్ధి  చెందింది.  శ్యాటిలైట్స్ వచ్చాయి. శ్యాటిలైట్ ద్వారా అన్ని విషయాలు తెలుసుకొనే పరిస్థితులు ఉన్నాయి.  ప్రయివేటు ఆర్గనైజేషన్ ద్వారా ఒకమీటరు రిజొల్యూషన్‌వి వారి దగ్గర ఉన్నాయి.  ప్లానింగ్‌లోనూ, ఎగ్జిక్యూషన్ లోనూ ఇవన్నీ చేసుకొనే పరిస్థితికి వచ్చారు.  సైక్లోన్ రిహాబిలిటేషన్ గురించి ఒక మీటరు రిజొల్యూషన్ కావాలంటే  డిఫెన్స్  అని మరొకటని అడ్డు  పెట్టి దానిని రానీయకుండా చేశారు.  మనం అడ్వాన్స్

పేమెంట్ చేసిన తరువాత  గవర్నమెంట్ ఆఫ్ ఇండియాతో నెగోషియేట్ చేశాము.  వారు బెంగుళూరులో మీటింగ్ పెట్టుకొని సీక్రెసీ గానీ మరొకటి గానీ లేదని  పర్మిషన్ ఇచ్చారు.  ఈనాడు ప్రపంచములో శ్యాటిలైట్  పెట్టుకొంటే  ఎక్కడ ఏమి జరుగుతోందో రిమోట్ కంట్రోల్ ద్వారా అన్నీ  స్టడీ చేసే పరిస్థితి వస్తున్నది.  ఈ విషయాన్ని గౌరవ సభ్యులు గుర్తు పెట్టుకోవాలి.

డా.ఎమ్.వి. మైసూరారెడ్డి :-  అధ్యక్షా , ఇండియాలో ఉప గ్రహాలు ఉన్నప్పుడు  అమేరికాకు సంబంధించిన 'ఐకాన్స్' తోనే ఒప్పందం కుదుర్చుకోవాల్సిన అవసరమేమిటి ?    ఆ సంబంధిత సమాచారాన్నంతా సభ ముందు పెట్టమనండి.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు :- ఇండియాలో ఉన్న ఉపగ్రహం ద్వారా 5 మీటర్ల రిజొల్యూషన్‌కి సంబంధించి ఉంది. 'ఐకాన్స్' ద్వారా  ఒక మీటరు రిజొల్యుషన్‌కి సంబంధించి ఉంది.  అది కూడా లేటెస్ట్‌గా వచ్చింది.   దీనిని తీసుకొంటున్నాము.

డా. ఎమ్.వి.మైసూరారెడ్డి   :-   మీరు ఆ సంస్థతో అగ్రిమెంట్ అయ్యే ముందు కేంద్ర ప్రభుత్వానికి ఎందుకు తెలియజేయలేదు.  కేంద్రప్రభుత్వానికి తెలియజేయాల్సిన అవసరం  లేదా ?

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు :-   కేంద్ర ప్రభుత్వం అంటే గౌరవం ఉందని నేను చాలా స్పష్టముగా అనేక పర్యాయాలు చెప్పాను. అదే సమయంలో  రాష్ట్ర ప్రభుత్వం చేసుకోవాల్సిన చిన్న చిన్న పనులకు కేంద్ర ప్రభుత్వం అనుమతి తీసుకోవాల్సిన పని లేదు.   ఇది కూడా అటువంటిదే.   సెంటర్ స్టేట్ రిలేషన్స్‌లో తెలుగుదేశం ప్రభుత్వా నికి స్పష్టమైన అవగాహన ఉంది.   రాష్ట్రాలకు ఎక్కువ అధికారాలు కావాలని అడుగుతున్నాము.   ఇప్పటికీ ఆ స్టాండ్ పైనే ఉన్నాము.   ఇది చిన్న విషయం.   దీనికి సంబంధించి రూ.2 కోట్ల 40 లక్షలు అడ్వాన్స్ చెల్లించినా ఇంత వరకు క్లియరెన్స్ రాలేదు.   ఆ విధంగా రాకపోవడానికి కారణం  ఎక్కువ అధికార కేంద్రీకరణే తప్ప  మరొకటి కాదు.

డా. ఎమ్.వి.మైసూరారెడ్డి :-    రాజ్యాంగాన్ని మీరు విస్మరిస్తున్నారా ?    కోట్లాది రూపాయలు ఖర్చు చేసిన తరువాత చేతులు కాలాక ఆకులు పట్టుకొన్నట్లు  ఇప్పుడు బాధ పడితే ఎట్లా ?  యూనియన్ లిస్ట్‌లో ఉండే  ఈ సమాచారం మీకు, మీ అధికారులకు  తెలియదా ?   రాజ్యాంగములోని 7వ షెడ్యూలు గురించి చూడలేదా ?  యూనియన్ లిస్ట్‌లో ఉన్నప్పుడు  మీరు పర్మిషన్ తీసుకోవాల్సి ఉంటుంది కదా.   మీరు మా అందరికి ఆ అగ్రిమెంట్‌కి సంబంధించిన అంశాలను అందించండి.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు :- అధ్యక్షా, మా రామకృష్ణుడు గారు రాజ్యాంగం గురించి వారికి చెపుతారు.   ఇది కూడా వాయిలేషన్ ఆఫ్ కాన్‌స్టిట్యూషన్ అంటే, మైసూరారెడ్డి గారి తెలివితేటలకు నా జోహార్లు.  సైక్లోన్ రిహాబిలిటేషన్ ప్రాజక్టు కోసం శ్యాటిలైట్ ఇమేజ్ తీసుకువచ్చి చేద్దామని అనుకొన్నాము.  ఆ పని కావాలంటే  ఇండియాలో ఉన్న  ఉపగ్రహాలకు 5 మీటర్స్ రిజొల్యూషన్ ఉంది.     ' ఐకాన్స్ ' వారి ద్వారా చేస్తే ఒక మీటరు రిజొల్యూషన్  వుంది.     ఇది తెప్పించుకొందామంటే ఇలా జరుగుతోంది.     ఇవన్నీ ఛానలైజ్ చేసి ఎన్.ఆర్.ఎస్.ఎ. ద్వారా వస్తాయి.     ఇందులో రహస్యం లేదు.   వాయిలేషన్ ఆఫ్ కాన్‌స్టిట్యూషన్ లేదు.  పాపం మైసూరారెడ్డి గారు దీనినే పట్టుకొని కూర్చొన్నారు తప్ప మరొకటి కాదని తెలియజేస్తున్నాను.

డా.ఎమ్.వి.మైసూరారెడ్డి :-  ముఖ్యమంత్రి గార్కి రాజ్యాంగం మీద నమ్మకం లేదన్న మాట.

శ్రీ కె.ఆర్. సురేష్‌రెడ్డి :- అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రి గారు మాట్లాడుతూ, 'The sky is open'  అని చెప్పారు.    ఈ రోజు అమేరికా కంపెనీకి  బాధ్యత అప్పగించారు.    ఆ తరువాత ఆపేశారు.   ఆ అమేరికా కంపెనీ  నేడు రాష్ట్ర ప్రభుత్వం పై ఏదైనా కోర్టులో బ్రీచ్ ఆఫ్ కాంట్రాక్ట్  క్రింద కేసు వేసిందా ?   మీరు శ్యాటిలైట్ ఇమేజింగ్ చేయడం మంచిదే.   అయినప్పటికీ    కొన్ని

అంశాలు యూనియన్ లిస్ట్‌లో ఉన్నప్పుడు మీరు వాటిని ఎందుకు పరిగణలోకి తీసుకోలేదు. We are bound by certain rules and regulations.
ఉ.9.10

అటువంటి సందర్భంలో రాజ్యాంగ పరంగా మనకు వున్న ఈ కార్యక్రమాలను బట్టి, ఈ ఫెల్యూర్స్ యిక ముందు జరుగకుండా ఏమి చర్యలు తీసుకుంటారు?

ఫైనల్‌గా ఈ రోజు సాటిలైట్ మ్యాచింగ్ అన్నది మీరు సైక్లోన్ మిటిగేషన్ ప్రోగ్రాం క్రింద తీసుకుంటున్నారంటున్నారు. To apprehend. లేకుంటే యిక ముందు రాబోయే సైక్లోన్స్‌ని ఎదుర్కోడానికి అక్కడ చేపట్టిన కార్యక్రమాలను ఏ విధంగా చేయాలన్న ఉద్దేశ్యంతో ఉన్నారన్న మాట కూడా చెప్పారు. The same facilities can also be extended to drought prone areas. దానితోబాటు డ్రౌట్ ప్రోన్ ఏరియాలలో కూడా మీరు సైక్లోన్ మ్యాచింగ్ కార్యక్రమాలను వేటినైనా తీసుకుంటున్నారా? What steps are being taken by the Government? ఎందుకంటే అమెరికన్ మీ పై వేసిన లీగల్ కేసు పైన మీరు ఏమి చర్యలు తీసుకుంటారు?

SRI PREMSING RATHORE: Whether it is a fact that this company on 16th May 2000 voilated the rules and put an exhibition in America under the banner of United Nations Corresponding Association Club. అంతేగాకుండా ఈ ఎగ్జిబిషన్‌లో our Defence Research and Development Laboratory Dynamics Ltd., MDNL, DRDL and Advance Numerical and Analysis గ్రూప్ వాళ్లు చిత్రాలు కూడా చూపెట్టారా?

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు :- నాకు ఈ విషయంలో ఏమీ అర్థం కావడంలేదు. దీనిని ఇష్యూగా చేస్తున్నారు. ఈ ప్రొసిజర్ మీద , యింత మంచి కార్యక్రమానికి వారు ఇంత ఇష్యూగా ఎందుకు చేస్తున్నారు. The Antrix Corporation has been appointed by the Department of Space, Government of India to act as a distribution agency in India. రూ. 2.4 కోట్లు ఎన్‌ట్రిక్స్ కార్పొరేషనుకు మనమే పే చేశాము. గవర్నమెంట్ ఆఫ్ ఇండియాకు ఆథరైజ్ చేశారు. The Antrix Corporation has got the permission of the Defence Department. ఏజెంటుకు కూడా పర్మిషను వుంది. ఈ విధంగా వున్నప్పుడు ముందుగానే మనం అవసరం అన్న ఉద్దేశ్యంతో చేశాము. ఫైనల్‌గా డిఫెన్స్ మినిస్టర్ పర్మిషను యిచ్చారు. ఈ విషయాలను గురించి మనం చెప్పాము. ముందుగానే చాలా ఓపెన్‌గా నేను చెప్పాను. పి.ఎమ్ అందరికి చెప్పారు. ఈ రోజు మీరు లేనిపోని సమస్యలను క్రియేట్ చేస్తున్నారు. అమెరికాలో గానీ, వేరే దేశాలలోగానీ చాలా సాటిలైట్స్ వున్నాయి. వాటి ద్వారా ఈ ఇమేజ్‌ని తెప్పించుకుని చూడ వచ్చు. ఆ విధంగా నేను చాలా స్పష్టంగా చెప్పాను. వాళ్లు కూడా ఒప్పుకున్నారు. కానీ ఇక్కడి వాళ్లు దీనిని ఎందుకో పెద్ద ఇష్యూగా చేస్తున్నారు. అది నాకు అర్థం కావడం లేదు.

## కర్నూలు, గొండిపర్ల మధ్య తుంగభద్రపై వంతెన నిర్మాణం

ప్రశ్న నెం . 34(1643-ఎన్)

శ్రీ టి.జి.వెంకటేష్ (కర్నూల్): గౌరవనీయులైన రోడ్లు, భవనాల శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) కర్నూలు పట్టణం, గాండిపర్ల గ్రామం మధ్య తుంగభద్ర నదిపై ఒక వంతెన నిర్మాణం కోసం సమర్పించిన ప్రతిపాదనలకు నాబార్డు 1997లో ఆమోదాన్నిచ్చిందా?

ఆ) ఇందు నిమిత్తం రూ. 9.87 కోట్లకు పరిపాలక మంజూరును ఆమోదించవలసి వున్నదా?

ఇ) ప్రభుత్వం ఏదేని ఉత్తర్వులను జారీచేసిందా?

ఈ) లేనట్లయితే, అందుకుగల కారణాలేమిటి?

ఉ) ఆ వంతెనను నిర్మించినట్లయితే పైన పేర్కొన్న ప్రదేశాల మధ్య దూరం గణనీయంగా తగ్గుతుందన్న విషయం కూడా నిజమేనా?

రోడ్లు, భవనాల శాఖా మంత్రి (శ్రీ కె. విజయ రామారావు)ః–

అ)అవునండీ

ఆ)లేదండీ

ఇ)లేదండీ

ఈ)జాతీయ రహదారిపై ప్రస్తుతం ఒక వంతెన ఉన్నది ఆ వంతెన ప్రస్తావనలోని స్థలానికి చాలా దగ్గరలో ఉన్నది.

ఉ)ప్రస్తావనలో స్థలం, ప్రస్తుతము వున్న వంతెన మధ్య దూరం 3.5 కిలో మీటర్లే అయినందున, ఈ ప్రదేశాల మధ్య తగ్గేదూరం కూడా స్వల్పంగానే వుంటుంది.

MADAM SPEAKER: Question No. 35 (561) is postponed at the request of the Member.

## రజకులకు ఉచిత భీమా

ప్రశ్న నెం . 36(1964.)

శ్రీ బసవ రాజు సారయ్య : గౌరవనీయులైన వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) రజక వృత్తిని ''ఇన్‌ఫెక్షన్ కన్‌టామినేషన్ '' గా పరిగణిస్తూ ఉచిత భీమా పథకాన్ని విస్తరింప చేసే ప్రతిపాదన ఏదైనా ఉన్నదా?

ఆ)ఈ విషయమై గతంలో ఏదేని జి.ఓ. ను జారీ చేయడం జరిగిందా?

ఇ)అయితే, ఆ జి.ఓ.ను అమలు పరచక పోవడానికి గల కారణాలేమిటి?

వెనుకబడిన తరగతుల సంక్షేమం, మత్స్య పరిశ్రమల శాఖామంత్రి (శ్రీ ఎన్.నరసింహారావు )ః–

అ)ఆంధ్రప్రదేశ్ రజకుల సహకార సంఘాల సమాఖ్య లిమిటెడ్ ఈ ప్రతిపాదనను పరిశీలిస్తున్నది.

ఆ,ఇ ) అవునండీ . గ్రూపు ఆరోగ్య భీమా పథకం క్రింద ఒక లక్ష మంది రజకులకు వర్తించే విధంగా భారతీయ జీవిత భీమా సంస్థకు ప్రీమియం చెల్లింపు నిమిత్తం రూ. 20 లక్షల మొత్తాన్ని ఖర్చు చేయడానికి 13.9.1994 తేదీ వెనుకబడిన తరగతుల సంక్షేమం (పి2)శాఖ ఎమ్.ఎస్.నెం .58 జి.ఓ. ద్వారా ప్రభుత్వం మంజూరు నిచ్చింది. జీవిత భీమా సంస్థ యొక్క సామాజిక భద్రతా పథకాల క్రింద వర్తింప చేయడానికి రజక వృత్తిని ఆక్యుపేషనల్ గ్రూపుల జాబితాలో చేర్చనందున భారతీయ జీవిత భీమా సంస్థ ఈ పథకం అమలును చేపట్టలేదు.

శ్రీ బి.సారయ్య ః– అధ్యక్షా, ఈ రాష్ట్ర ప్రభుత్వం గతంలో జీవిత భీమా పథకం క్రింద ఈ రాష్ట్రంలో వున్న సుమారు లక్ష మందికి ప్రీమియం కట్టడానికి లక్ష రూపాయలను యివ్వమని జి.ఓ. యిచ్చారు. తరువాత భీమా సంస్థ వారు గ్రూపు

ఇన్స్యూరెన్స్ లిస్టులో దీనిని చేర్చలేదన్న సాకుతో ఆ రూ. 20 లక్షలను వాపసు తీసుకుని వేరే రాష్ట్ర బడ్జెటులో కలుపుకున్నట్లుగా సమాచారం వుంది. రాష్ట్రంలో రజక వృత్తి చేసే వారందరినీ ప్రజారోగ్య శాఖ క్రింద తీసుకోవాలని మేము ప్రభుత్వానికి చెప్పాము. వెనుకబడిన తరగతుల శాఖా మంత్రి గారు దానికి ఒప్పుకున్నారు. ఈ రాష్ట్రంలో ఉన్న 50 లక్షల మంది రజకుల ఆరోగ్యం దృష్ట్యా ఈ వృత్తిని ప్రజారోగ్య శాఖ పరిగణనలోకి తీసుకోవాలని, నీరు అంతా కలుషితమయి అంటుల వ్యాధులు వచ్చే అవకాశం వుందని కూడా ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లాము. ఈ స్కీమును నిర్లక్ష్యం చేస్తున్నారు. వెంటనే భీమా సంస్థతో ఈ రజకులను కూడా కలపవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఎన్. నరసింహా రావు(బందరు) :- ఈ గ్రూపు ఇన్స్యూరెన్స్ స్కీములో రూ. 20 లక్షలు మంజూరు చేసినప్పుడు కాంగ్రెసు ప్రభుత్వం అధికారంలో వుంది. అప్పటికి సమీపంలో ఎలక్షన్స్ వున్న దృష్ట్యా, 3,4, నెలలలో ఎలక్షన్స్ వస్తాయి కనుక, ఈ లోపు రజకులను ఇన్స్యూరెన్స్ స్కీములో కలుపుదామన్న ఉద్దేశ్యంతో , ఒక జి.ఓ.ను పాస్ చేశారు. ఈ గ్రూపు ఇన్స్యూరెన్స్ స్కీములో 24 స్కీములున్నాయి. అందులో రజకుల వృత్తిని చేర్చలేదు. టి.డి.పి . ప్రభుత్వం రజకుల వృత్తిని ఈ గ్రూపు ఇన్స్యూరెన్స్‌లో చేర్చాలనే ఉద్దేశ్యంతో చూస్తున్నది. అందుకోసం ఇన్స్యూరెన్స్ కంపెనీతో కన్సల్ట్ చేస్తున్నాము. గత అక్టోబరులో మరో 10 గ్రూపులను యిందులో చేర్చడం జరిగింది. ఇందులో కూడా ఈ రజక వృత్తిని చేర్చక పోవడంతో , వారికి ఆ స్కీము అప్లయ్ కావడం లేదు. ఈ విషయమై యింకా ఆ కంపెనీ వారితో కన్సల్ట్ చేయడం జరుపుతూనే వున్నాము. దీనిని కూడా ఆ గ్రూపులో చేర్చడానికి , ఇన్స్యూరెన్స్‌లను యాక్టివేట్ చేయడానికి మేము సిద్ధంగా వున్నాము.

శ్రీ నోముల నర్సింహయ్య :- మంత్రిగారు ముందేమో రజకులకు సంబంధించిన ఇన్స్యూరెన్స్ వర్తింప చేస్తామని చెప్పారు. తరువాత ప్రభుత్వం రూ.20 లక్షలు వాపసు తీసుకున్నట్లుగా చెప్పారు. ఇలా వాపసు తీసుకున్న తరువాత 1998-99లోనూ, 1999-2000 లోనూ రజకుల కోసం ఒక్క పైసా కూడా రిలీజ్ చేయలేదు. అసంపూర్తిగా మిగిలిపోయిన దోబీ ఘాట్‌లను పూర్తి చేయడానికి, డబ్బులు యిప్పించడానికి, రజకులను ఆదుకునేందుకు గాను నీటిని యిప్పించడానికిగాను ప్రత్యేకంగా చర్యలు తీసుకోవలసిందిగా మేము కోరాము. రజకులు ప్రత్యేకంగా నీటి కోసం అనేక యిబ్బందులు పడుతున్నారు. దయచేసి మంత్రిగారు రజకులకు వారి వృత్తి నిమిత్తం నీటిని యిప్పించే ప్రతిపాదన ఏదైనా చేశారేమో తెలియజేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ పి.సాంబశివ రాజు :- అధ్యక్షా, 2000-01లో దోభీ ఘాట్‌ల నిర్మాణానికి రూ. కోటీ డెబ్బై లక్షలు కేటాయించమని అడగడం జరిగింది. వారు అవి కేటాయించామని అన్నారు. అయితే ఇంతవరకూ దానికి నిధులు యివ్వలేదు. నిధులను యిచ్చేందుకు త్వరగా చర్యలు తీసుకుంటారా?

శ్రీ కె. అచ్చన్నాయుడు (హరిశ్చంద్రాపురం) :- బి.సి.లకు సంబంధించి చాలా జాతుల వారిని ఈ గ్రూప్ ఇన్స్యూరెన్స్‌లో చేర్చడం జరిగింది. అయితే రజకులను ఈ గ్రూపులో చేర్చడం జరగలేదు. అందుకు ఇన్స్యూరెన్స్ వారు ఏమైనా కారణాలను చూపారా? ఆ కారణాలను చెప్పండి. అవి పూర్తి చేసి, ఈ రజకులను గ్రూప్ ఇన్స్యూరెన్స్‌లో చేర్చడానికి ప్రభుత్వం ఏమైనా చర్యలు తీసుకున్నదా తెలుపవలసిందిగా మీ ద్వారా గౌరవ మంత్రిగారిని, ప్రభుత్వాన్ని అడుగుతున్నాను.
ఉ.9.20

శ్రీ పి.లక్ష్మయ్య(జనగామ):అధ్యక్షా, 1994లో కాంగ్రేస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన జి.ఒ. అని చెప్పి మంత్రిగారు చెప్పారు చాలా సంతోషం. ఇప్పటికి 7 సంవత్సరాలు గడిచింది . దాదాపు 7 సంవత్సరాల కాలంలో ప్రభుత్వం తీసుకున్న చర్యలు ఏమిటి?

ఎన్ని సంవత్సరాల కాలంలో రజకుల మీద ప్రేమ కల్గి వారి అభివృద్ధికి జీవిత భీమా సంస్థ లో ఎన్ని సంవత్సరాల వరకు ఇప్పించగల్గుతారో చెప్పినట్లైతే రాష్ట్రంలో ఉన్న లక్షలాది రజకులు హర్షిస్తారని నేను చెబుతున్నాను.

శ్రీ ఎన్.నరసింహరావు:అధ్యక్షా, నరసింహయ్యగారి ప్రశ్నకు జీవిత భీమా సంస్థతో మాట్లాడితే దోభీఘాట్‌వల్ల వాళ్లకి ప్రాణహాని జరగదని ఉద్దేశ్యంతోటే జీవిత భీమా స్కీమ్‌లో చేర్చడం లేదని చెప్పడం జరిగింది. ఇచ్చినటువంటి ఎమౌంటును కూడా ఒక సంవత్సరంపాటు ఆ యొక్క ఎకౌంటులో ఉంచి వాళ్లు చేయని కారణంగా ప్రభుత్వం ఆ డబ్బును వెనక్కు తీసుకోవడం జరిగింది. సాంబశివరాజుగారు ఎన్ని దోభిఘాట్సు కట్టడం జరిగింది అడిగారు. ఇప్పటికి 1600 దోభిఘాట్స్ నిర్మాణం చేయడం జరిగింది. ఒక్క రజకునికి 3 వేల రూపాయలు చొప్పున సుమారు 3 కోట్ల, 7 లక్షల రూపాయలవరకు లోను ఇవ్వడం జరిగింది. లక్ష్మయ్యగారు వాళ్ల వెల్ఫేర్ ఏమి చేశారని అడిగారు. మరొక క్వొశ్చన్ వేస్తే ఏమి చేస్తుంది తప్పనిసరిగా చెబుతాను. అచ్చంనాయుడుగారు వారిని చేర్చకపోవడానికి కారణాలు అడిగారు. గతంలో కూడా 24 గ్రూప్పుని గ్రూపు యాక్టివిటీ క్రింద జీవిత భీమా సంస్థ వారు ఐడింటిఫై చేయడం జరిగింది. గత సంవత్సరం అక్టోబరు నెలలో కొత్తగా 10 గ్రూపులను జీవిత భీమా యాక్టివిటీ క్రింద చేర్చడ ం జరిగింది. అందులో కూడా రజకులను చేర్చలేదు. దానివల్ల చేయలేకపోతున్నాము అని సభకు తెలియచేస్తు న్నాను.

## పట్టణ ప్రాంతాలలో గృహాల నిర్మాణానికి నిధుల విడుదల

ప్రశ్న నెం .37(1540)

డా.జి.ఉమ(తెనాలి): గౌరవనీయులైన గృహ నిర్మాణ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ . పట్టణ గృహ నిర్మాణ వ్యయం ఒక్కొక్క గృహానికి రూ.30,000/-ల నుండి రూ.50,000/-లకు పెరిగిన మాట వాస్తవమేనా?
ఆ. అయితే, రాష్ట్ర ప్రభుత్వం కేంద్రప్రభుత్వాన్ని అదనపు నిధులను విడుదల చేయవలసిందిగా కోరిందా?
ఇ. లేనట్లయితే, అందుకు గల కారణాలేమిటి?

గృహనిర్మాణ శాఖ మంత్రి (శ్రీ ఎ.ప్రభాకరరెడ్డి)

అ. లేదండీ.
ఆ. ఈ ప్రశ్నకు తావు లేదు.
ఇ. ఈ ప్రశ్నకు తావు లేదు.

డా.జి.ఉమ: అధ్యక్షా, ఈ పట్టణ గృహ నిర్మాణ పథకం క్రింద గృహాలు కట్టడం ప్రారంభించడం జరిగింది. వివిధ కారణాలవల్ల ఈ నిర్మాణం పనులు ఆగిపోవడం వాస్తవమేనా? వీటి మీద ప్రభుత్వం ఎటువంటి చర్య తీసుకుంటుంది మీద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ జి. అప్పలసూర్యనారాయణ(శ్రీకాకుళం): అధ్యక్షా, రూరల్‌లో డిసెంట్రలైజ్ పవర్ వుంది కలెక్టర్ శాంక్షన్ చేస్తున్నారు. అర్బన్‌కు వచ్చేటప్పటికి ప్రాజెక్టు రిపోర్టు అంతా తయారు చేసి

కమీషనరేట్‌కు పంపించాలి. ఇక్కడ చాలా జాప్యం అవుతుంది . అర్బన్ రిపోర్టు తయారు చేయడం చాలా క్రిటికల్‌గా వున్నది. పట్టణ ప్రజలకు సహాయం చేయడం కోసం ప్రొసీజర్‌ను సింప్లిఫై చేస్తారా? మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ఎన్.చంద్రబాబునాయుడు: అధ్యక్షా, అర్బన్ హౌసింగ్ ఇంపార్టెంట్ కాబట్టి వాళ్ల అభిప్రాయాలు చెప్పనీయండి. వారు చెప్పిన తరువాత సమాధానం ఇస్తాము.

శ్రీ ఎన్.ఇంద్రసేనారెడ్డి: అధ్యక్షా, ఈ గవర్నమెంటు వచ్చిన తరువాత హౌసింగ్ స్కీమ్ బాగా తీసుకుంటామని చెప్పారు వాస్తవంగా చేస్తున్నారు. కాని అర్బన్ హౌసింగ్ విషయంలో మనం ఎంత అనుకున్నా లోకల్‌గా ఉండేటటువంటి కొన్ని ప్రాబ్లమ్స్‌వల్ల వెనక్కి పోతున్నాము. అర్బలో ఉండేటటువంటి ల్యాండ్ కాస్ట్లీ కాబట్టి అర్బన్ హౌసింగ్ తీసుకొనేటప్పుడు మినిమమ్ 1 ప్లస్ 3 ఫ్లోర్స్ కట్టించండి. దానివల్ల ల్యాండ్ మిగులుతుంది, కాస్టు ఆఫ్ కన్‌స్ట్రక్షన్ ఈజీ అవుతుంది. హైద్రాబాదు సిటీలో ఆక్యుపైడ్ స్లమ్స్ చాలా ఉన్నాయి. దానివల్ల శానిటేషన్ ప్రాబ్లమ్స్ వస్తున్నాయి . ప్రభుత్వం వారు ఓపెన్‌గా ఉన్నటువంటి ప్లేస్‌లో ముందుగా 1 ప్లస్ 3నో లేకపోతే 1 ప్లస్ 4 ఫ్లోర్సో కట్టండి. ఆ స్లమ్‌లో వెకేట్ చేయించి దీంట్లోకి షిప్టు చేయించినట్లయితే అక్కడ ఉండే ప్లేస్ ఖాళీ అవుతుంది. ఆక్షన్ పెట్టినట్లయితే అంతకు మించి డబ్బు వస్తుంది . ప్రపోర్షనేట్‌గా ఉన్నటువంటి వాళ్లు వీకర్ సెక్షన్ హౌసింగ్‌కు ఇచ్చినా , ప్రయివేటు వాళ్లు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారు. దీని విషయంలో ప్రభుత్వం ఆలోచన చేయాలి. అదే రకంగా స్కీమ్స్ ఇవ్వాలి. కొన్ని చోట్ల పిల్లర్లు వేసి రూఫ్ వేసినటువంటి వాటికి చాలా చోట్ల గోడలు లేవు, నీళ్లు లేవు, టాయిలెట్సు లేవు, రోడ్సు లేవు , విద్యుచ్ఛక్తి లేదు. ప్రభుత్వం కనుక ఆ రకంగా ఉండేటటువంటి దానికి ముందుగా ప్రయివేటు దాంట్లో తీసుకొని వీటి ద్వారా తప్పకుండా ఈ యొక్క హౌసింగ్ స్కీమ్ చాలా ముందుకు పోతుంది. 360/- రూపాయలు స్కీమ్ ప్రక్కన పెట్టివేసి ప్రభుత్వం ముందుగా కట్టండి తరువాత షిఫ్టుట్, అప్పుడు మీయొక్క స్కీమ్ ముందుకు పోతుంది అని చెప్పి మనవిచేస్తున్నాను. ఆ సందర్భంగా అర్బన్ ఏరియాస్‌కు సంబంధించిన ఎంఎల్ఏలతో ముఖ్యమంత్రిగారు కాని మంత్రిగారు కాని దీని విషయంలో మీటింగ్ పెట్టినట్లయితే సలహాలు ఎక్కువ వస్తాయి అని చెప్పి మీ ద్వారా ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను.

SRI D. NAGENDER (Asifnagar): Madam Speaker, the Hon'ble Minister's answers to the questions are like this. For the (a) question - Whether it is a fact that the cost of construction of urban houses has been increased from Rs. 30,000 to Rs. 50,000 per house, the answer is 'No. For the (b) question, the answer is "Does not arise". For the (c) question, the answer is also "Does not arise".

క్వొశ్చన్ వేసినప్పుడు, కారణాలు మెన్షన్ చేయవలసిన అవసరం ప్రభుత్వం మీద ఉన్నది. ఈ అర్బన్ హౌసింగ్‌కు ముఖ్యమంత్రిగారు హుడా విడిగా హైద్రాబాదు సిటీలో ఆకస్మికతనిఖీ, క్లీన్ అండ్ గ్రీన్ నా నియోజకవర్గంలో పర్యటించినప్పుడు మురళీధరబాగ్,పూల్‌బాగ్, కట్టెలమండీ, బీమరావుబడాలి, సూర్యామహోళీలో, ఎం .జి.నగర్, ఓవైసీపురాలలో పట్టాలు ఇచ్చారు. నేను స్వయంగా ఖర్చు పెట్టి ప్రజలకు లాభం జరుగుతుందని చెప్పి లారీలలో పంపించాను. అర్బన్ ఏరియాలో హౌసింగ్ కాలనీ ఒకటి కూడా గ్రౌండ్ కాలేదు. అర్బన్ ఏరియాలో హౌసింగ్ స్కీమ్ తీసుకొంటామని అంటే
కొన్ని సందర్భాలలో ఇలాంటి మంచి ఇష్యూస్ మీద సెంట్ పర్సంట్ సపోర్టు చేశాను. హైద్రాబాదు జిల్లా ఇన్‌చార్జీ మంత్రి ఆకస్మిక తనిఖీలో అబ్జల్‌సాగర్‌లో అర్బన్ హౌసింగ్ కాలనీ చూశారు. పూరి కాని ఇళ్లు అన్నీ వెంటనే పూర్తి చేయమని సంబంధించిన అధికారులకు డైరక్షన్ ఇచ్చారు. ఎన్ని రోజుల లోపల పూర్తి చేస్తారని మంత్రిగారు అడిగితే 15 రోజుల లోపల పూర్తి చేస్తామని అధికారులు చెప్పారు. So far no action has been taken in this regard. నేను మంత్రిగారిని పట్టుకోవాలా లేకపోతే

అధికారులను పట్టుకోవాలా చెప్పండి. రెయిలింగ్ కూలి 3 ఫ్యామిలీలు చచ్చిపోయారు. ప్రభుత్వం వారు ఆపత్‌బంధు పథకం క్రిందడబ్బులు ఇస్తామని చెప్పారు. జంటనగరాలలో హౌసింగ్ స్కీమ్ క్రింద ఎంత డబ్బు యాలకేట్ చేశారు? ముఖ్యమంత్రిగారు ఈ సబ్జెక్టు మీద మంచి సలహాలు ఇవ్వమన్నారు.

శ్రీ ఎన్.చంద్రబాబునాయుడు: అధ్యక్షా, సలహాలు ఇవ్వమంటే మొత్తం హిస్టరీ మాట్లాడుతున్నారు. దీని మీద ప్రభుత్వం పాలసీ తేవాలని మంచి సూచనలు వస్తాయని సభ్యులకు మాట్లాడడానికి టైము ఇవ్వమని కోరాను. మంచి సూచనలు ఇస్తే మేము సంతోషిస్తాము. నాగేందర్‌గారు ఇంత సమయం తీసుకొని ఒక్క పాయింట్ కూడా మాట్లాడలేదు. ఇంద్రసేనారెడ్డిగారు చాలా క్లియర్‌గా అన్నీ పాయింట్లు చెప్పారు.

శ్రీ డి.నాగేందర్: అధ్యక్షా, మమ్ములను సలహాలు ఇవ్వమని చెబుతున్నారు. మమ్ములను ఎంతవరకు కాన్ఫిడెన్సులోకి తీసుకుంటారో తెలియదు. దీనికి ఎంత డబ్బు యాలకేట్ చే శారు? పోయిన సంవత్సరం యాలకేట్ చేసిన డబ్బు విడుదల చేశారా? లేదా? హైద్రాబాదు సిటీలో పూర్తి కాని ఇళ్లు ఎప్పటిలోగా పూర్తి చేస్తారు? కనస్ట్రక్షన్ ఆఫ్ కాస్టు పెరిపోయింది. సిమెంటు ధర పెరిగిపోయింది. ఇవి అన్నీ దృష్టిలో పెట్టుకొని ఎప్పటి లోపల పూర్తి చేస్తారు?
ఉ.9.30

శ్రీ డి. శ్రీనివాస్: అధ్యక్షా, అర్బన్ హౌసింగ్ పేరుకుమాత్రమే ఉంది. దీనికి అఫిషియల్స్‌నుండి కావాల్సిన స్పందన రావటంలేదు, సక్రమంగా ఎక్కడా ఇంప్లిమెంట్ అవుతున్నట్లు కన్పించటంలేదు. ఎన్నికలు అయిన తరువాతగాని, అంతకుముందుగాని అర్బన్ హౌసింగ్ చాలా నెమ్మదిగా నడుస్తున్నది. ఇంద్రసేనారెడ్డిగారు మాట్లాడుతూ రెండు, మూడు ఫ్లోర్స్ కట్టించమని ఒక ప్రపోజల్ పెట్టారు. హైదరాబాదు సిటీకి సంబంధించినంతవరకు ఇది చాలా మంచి ప్రపోజల్. అయితే ఆవిధంగా చేస్తే కన్‌స్ట్రక్షన్ బాధ్యత మొత్తం ప్రభుత్వంపైనే పడుతుంది. ప్రస్తుతం అర్బన్ హౌసింగ్‌కు రూ.25,000 , రూరల్ హౌసింగ్‌కు రూ.15,000 ఇస్తున్నారు. అర్బన్ హౌసింగ్‌లో మేగ్జిమమ్ లోన్ కాంపోనెంట్ ఉంది. అదే రూరల్ హౌసింగ్ విషయానికొస్తే 50% సబ్సిడి ఉంది. అయితే ప్రాక్టికల్‌గా చూస్తే మనం ఇచ్చే డబ్బుకంటే వారు చేతినుండి డబ్బు ఎక్కువగా వేసుకోవాలి. కనుక ఈ సమస్యను అధిగమించటానికిగాను అర్బన్, రూరల్ హౌసింగ్ కొరకు ఇచ్చే మొత్తం పెంచుతారా? రూరల్ ఏరియాస్‌లో ఎమ్.ఎల్.ఎ.లను కన్‌సల్ట్ చేసి వారు ఇచ్చే ప్రపోజల్స్ ఎంక్వైయిరీ చేసిన తరువాత హౌసెస్ కన్‌స్ట్రక్షన్ టేకప్ చేయటం జరుగుతోంది. అయితే అర్బన్ ఏరియాస్‌లో ఈవిధంగా లేదు. కలెక్టర్ ఆధ్వర్యంలో ఒక కమిటి ఉంది. ఎమ్.ఎల్.ఎ.లను ఇక్కడ కన్‌సల్ట్ చేయటంలేదు. బెనిఫిషరీస్‌కు సంబంధించిన విషయాల్లో ప్రజాప్రతినిథులను కాన్ఫిడెన్స్‌లోకి తీసుకుని వారికి బాధ్యత పెట్టినప్పుడే ఇది సక్రమంగా జరుగుతుంది. ఆఫీసర్స్‌కు ఆ కమిట్‌మెంట్, సీరియస్‌నెస్ ఉండదు.

శ్రీ జి. బుచ్చయ్య చౌదరి: పట్టణ ప్రాంతాల్లో నివాస స్థలాలు తక్కువగా ఉండటం, ఖరీదు విపరీతంగా ఉండటంతో స్లమ్స్ క్లియరెన్స్ ఒక సమస్యగా ఉత్పన్నమౌతున్నది. ముఖ్యమంత్రిగారికి మా నియోజకవర్గమైన రాజమండ్రిలో మోడల్‌గా కట్టబడిన రెండు, మూడు కాలనీలను చూపించటం జరిగింది. పేదవారికి ఇళ్లు కట్టివ్వటానికి కనీసం 220 చదరపు అడుగులు అవసరం అవుతాయి. ఒక బెడ్‌రూమ్, ఒక చిన్న కిచెన్, బాత్రూమ్, టాయిలెట్, బయట వరండా వంటి కనీస వసతులు కల్పించటానికి 220 చదరపు అడుగులు అవసరం అవుతాయి. చదరపు అడుగుకు రూ.250 ఖర్చవుతుంది. ఆవిధంగా చూస్తే 220 చదరపు అడుగులకు రూ.55,000 ఖర్చవుతుంది. మనం రూ.30,000 వరకు ఇచ్చినప్పటికీ మిగిలిన రూ.20,000 లబ్దిదారుడు బయటనుండి అప్పు తెచ్చుకోవాల్సి వస్తోంది. డ్యూయల్ క్రెడిట్ ఉండటంవల్ల వారు అప్పుల పాలౌతున్నారు. వెయ్యి ఇళ్లకు శాంక్షన్ ఇచ్చే బదులు 700 ఇళ్లకు మాత్రమే శాంక్షన్ ఇవ్వండి. అయితే ఈ ఇచ్చే మొత్తం పెంచాల్సిన అవసరం ఉన్నది. రోడ్లు, వాటర్ వంటి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌కు కూడా కొంత ఖర్చవుతుంది. ఒన్ ప్లస్ ఒన్ లేదా ఒన్ ప్లస్ టుకు వెళ్లారంటే నీరు పైకి వెళ్లాలంటే

ఓవర్‌హెడ్ ట్యాంక్ కూడా అవసరమౌతుంది. ఒకసారి పునరాలోచన చేసినట్లయితే అర్బన్ హౌసింగ్‌లో తప్పనిసరిగా మల్టిపుల్ హౌసింగ్ టేకప్ చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. కాబట్టి దీనికి కూడా ఇచ్చే మొత్తం పెంచాలి. రూ.20,000 ఐ.ఎ.వై. క్రింద సబర్బన్‌లో ఇస్తున్నారు, రూ.6,000 బెనిఫిషరీ కాంట్రిబ్యూషన్, రూ.16,000 బ్యాంక్స్ ఇస్తున్నాయి, మొత్తం కలిపినప్పటికీ రూ.42,000 మాత్రమే అవుతున్నది. ఈ మొత్తంతో ఇళ్లు పూర్తికావటంలేదు కావున వారు వేరే చోట అప్పుచేయాల్సి వస్తోంది. కనుక ఈ మొత్తము రూ.50,000 నుండి రూ.55,000 వరకు పెంచాల్సిన అవసరం ఉన్నది.

శ్రీ ఆర్. రవీంద్రనాథరెడ్డి: 1999-2000 నాటికి ఎన్ని ఇళ్లు అర్బన్ హౌసింగ్ క్రింద శాంక్షన్ చేశారు? 2000-01 సంవత్సరంలో ఎన్ని ఇళ్లు శాంక్షన్ ఇచ్చారు? రూరల్ కాన్‌స్టిట్యుయెన్సీలలో కొన్ని విలేజస్ అర్బన్ ఏరియాలుగా డిక్లేర్ చేయటం జరుగుతోంది. ఇప్పటివరకు అటువంటిచోట్ల ఎన్ని హౌసెస్ శాంక్షన్ చేశారు? ఎస్.సి.ల కోటా కంప్లీట్ అయినప్పటికీ, ఫర్దర్‌గా ఎస్.సి. కోటా లేకపోయినప్పటికీ, అందుకు ఉద్దేశించిన ఫండ్స్ డైవర్ట్ చేయటానికి వీలులేదని కండిషన్ పెడుతున్నారు. ఆ విధానంలో సడలింపు ఏమైనా ఉన్నదా?

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు: హౌసింగ్ అనేసరికి ఇష్యూ జనరలైజ్ అయిపోయింది. అర్బన్ హౌసింగ్‌లో సూచనలు చేస్తారనుకుంటే రూరల్ హౌసింగ్‌కు కూడా వెళ్లిపోయారు.

(అంతరాయం)

**( ఒక గౌరవ సభ్యుడు ఎక్కడ ఇళ్లు కట్టారు మీరు)**

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు: ఎవరేమి చేస్తున్నారో ప్రజలకే తెలుసు. కనుకనే ఎవరిని ఎక్కడ పెట్టాలో అక్కడి పెట్టారు. కామెంట్ చేయటం చాలా ఈజీ, వాస్తవాలు మాట్లాడటం కష్టం. వాస్తవాలు మాట్లాడలేరు కాబట్టే మీరు అక్కడే ఉంటారు, అదేమాదిరిగా ఉంటారు. సూర్యనారాయణగారు మాట్లాడుతూ పర్మిషన్స్ అన్నీ డీసెంట్రలైజ్ చేస్తే బాగుంటుందని, ప్రస్తుతం సెంట్రలైజ్డ్‌గా ఉన్నాయని అన్నారు. ఇంద్రసేనారెడ్డిగారు మాట్లాడుతూ ఒన్ ప్లస్ త్రీ కడితే బాగుంటుందని, రూ.50,000 పెట్టి ఇళ్లు కట్టించి ప్రస్తుతం ఉన్న కాలనీలు, స్లమ్స్ అన్ని షిఫ్ట్ చేస్తే బాగుంటుందని, ప్రాపర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రొవైడ్ చేస్తే బాగుంటుందని అన్నారు. నాగేందర్‌గారు మాట్లాడుతూ రూ.50,000 ఇస్తే బాగుంటుందన్నారు. శ్రీనివాస్‌గారు మాట్లాడుతూ ఇచ్చే మొత్తం పెంచటమే కాకుండా బెనిఫిషరీస్ అందరినీ ఎమ్.ఎల్.ఎ.నే సెలెక్ట్ చేస్తే బాగుంటుందని అన్నారు. బుచ్చయ్య చౌదరిగారు చెప్పిన కాలనీలు నేను చూశాను. నిజంగా మంచి ఇళ్లు, కాలనీలు అక్కడ కట్టారు. వారు మాడల్ కాలనీస్ కన్‌స్ట్రక్ట్ చేశారు. మొత్తాన్ని రూ.50,000కు పెంచి స్లమ్స్ అన్నీ క్లియర్ చేస్తే బాగుంటుందని వారు చెప్పారు. రోడ్లు, వాటర్, శానిటేషన్ మొదలైన ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అంతా ప్రొవైడ్ చేస్తే బాగుంటుందని సూచనలు ఇచ్చారు. ఈవిధంగా చాలామంది సూచనలు చేశారు. అర్బన్ ఏరియాస్‌లోఇళ్లు కడితే ఆక్యుపెన్సీ సమస్య తీరటమే కాకుండా రీసేల్ వేల్యూ కూడా ఉంటుంది. బెనిఫిషరీస్ కూడా రీపేమెంట్ చేసే పరిస్థితికి వస్తున్నారు. ఈ సబ్జెక్ట్ పైన ఇప్పటికిప్పుడు డెసిషన్ తీసుకోవటంకంటే అర్బన్ ఏరియాస్‌లో ఉండే ఎమ్.ఎల్.ఎ.లతో మీటింగ్ పెట్టి డెసిషన్ తీసుకోమని మంత్రిగారికి చెబుతాను. వర్కింగ్ పేపర్ తయారుచేస్తాము. బెనిఫిషరీస్‌కు ఇళ్లు ఏవిధంగా కట్టించాలి, ఏవిధంగా టౌన్‌షిప్స్ కట్టాలి మొదలైన విషయాలన్నీ కూలంకషంగా చర్చించాలి. ఈ సెషన్ లోపల మీ అందరియొక్క సూచనలు తీసుకుని ఒక పాలసీ ఎనౌన్స్ చేస్తాము. మీటింగ్ పెట్టి ఒక డెసిషన్‌కు తీసుకుని అనంతరం దానిని ఇంప్లిమెంట్ చేయటం జరుగుతుంది.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి: మీటింగ్ డేట్ చెబితే బాగుంటుంది.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు: పాలసి తయారుచేసి మీటింగ్ పెడతాము. 10, 15 రోజుల్లో మీటింగ్ పెడతాము.

## గ్రామాలలో లైన్‌మెన్ ఉద్యోగాల భర్తీ

ప్రశ్న నెం.38 (1643 కె)

శ్రీ బి. సత్యానందరావు(కొత్తపేట) : గౌరవనీయులైన ఇంధనశాఖ మంత్రిగారు దయచేసి ఈక్రింది సమాచారం తెలియచేస్తారా?

అ) గ్రామాలలో తగినంత సంఖ్యలో లైన్‌మెన్ లేరన్న విషయం వాస్తవమేనా?

ఆ) అయినచో, లైన్‌మెన్ ఉద్యోగాలు ఎన్ని ఖాళీగా ఉన్నవి, ఆ ఉద్యోగాలను భర్తీచేస్తారా?

ఇంధన శాఖామంత్రి ( శ్రీ కె. సుబ్బారాయుడు):

'అ' మరియు 'ఆ') రాష్ట్రంలో 518 లైన్‌మెన్ ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయి. లైన్‌మెన్ ఉద్యోగం పదోన్నతి ద్వారా భర్తీచేయబడేది. ఈ ఖాళీలు ఫీడర్ పోస్టుల్లోనుండి లభ్యమయ్యే అర్హులైన వారితో భర్తీచేయబడతాయి.

శ్రీ బి. సత్యానందరావు: అధ్యక్షా, మంత్రిగారు లైన్‌మెన్ పోస్టులు పదోన్నతి ద్వారా భర్తీచేయటం జరుగుతుందని చెప్పారు. ఫీడర్ పోస్ట్స్ అయిన జూనియర్ లైన్‌మెన్, అసిస్టెంట్ లైన్‌మెన్ కేడర్‌లోని క్వాలిఫైడ్ పర్సన్స్ ఈ పోస్ట్‌లకు అర్హులుగా చెప్పటం జరిగింది. ఈ పోస్ట్‌లకు ఎలిజిబుల్ పర్సన్స్ ఇప్పుడు ఉన్నారా? ఉన్నట్లయితే ఎప్పటిలోగా ఈ లైన్‌మెన్ పోస్ట్స్ భర్తీచేస్తారు? పెరుగుతున్న విద్యుత్ వినియోగదారులకు అవసరమైన స్థాయిలో పోస్టులు పెంచటానికి, అదేవిధంగా రిటైరైన వారి స్థానంలో ఖాళీలను భర్తీచేయటానికి ఏమైనా చర్యలు తీసుకుంటారా?

ఉ.9-40

శ్రీ **కె.సుబ్బరాయుడుః** అధ్యక్షా, జూనియర్ లైన్‌మెన్‌గా వున్నవారు 8వ తరగతి చదువుకుని రెండు సంవత్సరాల అనుభవం ఉన్నట్లయితే వారిని అసిస్టెంట్ లైన్‌మెన్‌గా ప్రమోట్ చేయడానికి అవకాశముంది.అసిస్టెంట్ లైన్‌మెన్‌గా ఉన్నవారు 9వ తరగతి పూర్తిచేసి 3 సంవత్సరాల అనుభవం ఉన్నట్లయితే లైన్‌మెన్‌గా ప్రమోట్ చేయవచ్చు. ఆ విధంగా అర్హతలున్న వారిని ఈ పోస్టులకు తీసుకోవడానికి ఎట్టి అభ్యంతరం లేదు. కాబట్టి మనకు పని భారం లేకుండా ఉండేవిధంగా అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నాము. అదేవిధంగా అప్రెంటిస్‌లను కూడా నియామకం చేసి ఏవిధమైన ఇబ్బంది లేకుండా కార్యక్రమాలను నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నాము.

## రాష్ట్రంలో అతిసార వ్యాధి నివారణ

**ప్రశ్న నెం .39(1399)**

సర్వశ్రీ/శ్రీమతి పి.శంకర రావు(షాద్‌నగర్), వి.సునీత లక్ష్మా రెడ్డి(నర్సపూర్), కె.ఆర్.సురేష్‌రెడ్డి, నోముల నరసింహయ్య(నక్రెకల్), సున్నం రాజయ్య(భద్రాచలం), గౌరవనీయులైన వైద్య, ఆరోగ్య శాఖా మంత్రి గారు దయచేసి ఈక్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) అంటువ్యాధి అయిన అతిసార వ్యాధి రాష్ట్రంలో బాగా ప్రబలివున్న మాట వాస్తవమేనా?

ఆ) సాధారణంగా వర్షాకాలంలో వచ్చే ఈ అంటువ్యాధి గత మూడు సంవత్సరాల నుండి నిత్యం అనేక ప్రాణాలను బలిగొంటున్న మాట కూడా వాస్తవమేనా?

ఇ) అయితే గత నాలుగు సంవత్సరాలలో మరణించిన వ్యక్తుల సంఖ్య ఎంత?

ఈ) అతిసార వ్యాధిని నియంత్రించడానికి తీసుకుంటున్న నివారక చర్యలు ఏమిటి?

**ఆరోగ్య, వైద్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి (డాక్టర్ ఎస్.అరుణ):**

అ) మేడమ్ స్పీకర్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అతిసార వ్యాధికి తరచుగా గురవుతున్నది.

ఆ) వర్షాకాలంలో కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్న కారణంగా మరణాల సంఖ్యను తగ్గించడం సాధ్యమయింది.

ఇ) గత నాలుగు సంవత్సరాలలో మరణించిన వారి సంఖ్య : 1997లో 327 మంది, 1998 లో 922 మంది, 1999లో 72 మంది, 2000లో 73 మంది.

ఈ) రాష్ట్రంలో అతిసార వ్యాధి వ్యాప్తిని నియంత్రించడానికై ఈ క్రింది నివారణ చర్యలను తీసుకోవడం జరుగుతున్నది.:-

1 నిఘా విధానాన్ని పటిష్ట పరచడం

2. తగినంత రక్షిత త్రాగునీటిని సరఫరా చేయడం

3. ప్రాథమిక ఆరోగ్య కేంద్ర డివిజనల్, జిల్లా స్థాయిలలో అంటువ్యాధి పరిస్థితిని పర్యవేక్షించడం

4. క్రమబద్ధంగాక్లోరినేషన్ చేయడం

5. రోజంతా పర్యవేక్షించడం

6. అంటువ్యాధి సోకిన ప్రాంతాలలో పని చేయడానికై మొబైల్ మెడికల్, పారా మెడికల్ బృందాలను ఏర్పాటు చేయడం

7. మందులు, క్రిమి సంహారక మందులను నిల్వ చేసి, సరఫరా చేయడం

8. వ్యాధి సోకిన ప్రాంతాలలో చికిత్స కేంద్రాలను ఏర్పాటు చేయడం

9. శాఖల మధ్య సహకారం, అవగాహన ఉండేలా చూడడం

10. ఆరోగ్య విద్యను బోధించడం

**డా.పి.శంకర్ రావు:** అధ్యక్షా, మంత్రి గారు పది మెజర్స్ గురించి చాలా చక్కగా చెప్పారు. ఈ మెజర్స్ గాస్ట్రో ఎంటరాలజీ ఎఫెక్ట్ అయిన తరువాత తీసుకుంటున్నారా లేకుంటే ముందే తీసుకుంటున్నారా? ఎందుకంటే గాస్ట్రో ఎంటరాలజీ డెత్స్ మన రాష్ట్రంలోనే హయ్యస్ట్ అని రికార్డులు చూపిస్తున్నాయి. గవర్నమెంట్ హైటెక్ సిటీకి ఇస్తున్న ప్రాధాన్యత రూరల్ ఏరియాస్‌కు ఇవ్వడం లేదని వాస్తవాలు తెలియజేస్తున్నాయి. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు ఇచ్చే ఎమర్జెన్సీ ఫండ్స్ కూడా విత్‌డ్రా చేశారు. అందువల్ల ఈ విషయంలో ఏ చర్యలు తీసుకుంటున్నారో చెప్పాలని గౌ. మంత్రి గారిని మీ ద్వారా కోరుతున్నాను.

**డా. ఎస్. అరుణ:** అధ్యక్షా, అతిసార వ్యాధి ముఖ్యంగా కలుషిత నీరు, అపరిశుభ్ర పరిసరాలు, కలుషిత ఆహారం తీసుకోవడం వల్ల వస్తుంది. గౌ.సభ్యులు చెప్పినట్లుగా అతిసార వ్యాధి నివారణకు గాను12 మాసాల యాక్షన్ ప్లాన్‌ను జనవరి

నుండి డిసెంబర్ వరకు అమలు చేసేవిధంగా తీసుకోవడం జరుగుతోంది.అన్ని చోట్లా ఈ క్యాలెండర్ ప్రకారం నడుస్తోంది. అదేవిధంగా ఎమర్జెన్సీ డ్రగ్స్ సెంట్రల్ ల్యాబ్ నుండి పంపించడం జరుగుతోంది. ఎక్కడ కూడా మెడిసిన్స్ కొరత లేదు అధ్యక్షా.

**డా.పి. శంకర రావు**ః అధ్యక్షా, పి.హెచ్.సి.లకు గతంలో ఇచ్చే ఎమర్జెన్సీ ఫండ్స్‌ను విత్‌డ్రా చేశారని వాళ్లు చెబుతున్నారు అధ్యక్షా, మంత్రి గారు చెప్పిన ఆ పది మెజర్స్‌నుఎవరు మానిటర్ చేస్తున్నారో చెప్పమని మంత్రి గారిని కోరుతున్నాను అధ్యక్షా.

డా. అరుణ ఃఅధ్యక్షా, విత్‌డ్రా అనేది ఎక్కడా చేయలేదు. అతిసార వ్యాధి నివారణ చర్యలకు సంబంధించి సెంట్రల్‌లో ఒక ఎపిడెమిక్ సెల్‌ను , అలాగే జిల్లాలలో డిఎంహెచ్ఒ, డిసిహెచ్‌లతో కూడిన ఒక టీమ్‌ను ఏర్పాటు చేశాము
వారు ఎక్కడైనా ప్రాబ్లం వస్తే వెంటనే అటెండ్ అయ్యి తమ సహాయ సహకారాలను అందజేయడం జరుగుతుంది. జిల్లా లెవెల్‌లో కమిటీని ఏర్పాటు చేసినట్లుగానే గ్రామాల్లో కూడా కమిటీలను ఏర్పాటు చేయడం జరిగింది.

మేడమ్ స్పీకర్ః **క్వశ్చన్ నెం .1621 మినిస్టర్ ఫార్ మేజర్ అండ్ మీడియం ఇరిగేషన్---------**

శ్రీ **నోముల నరసింహయ్య**ః మేడమ్ స్పీకర్, నా నియోజక వర్గానికి సంబంధిన ప్రత్యేక సమస్య మేడమ్, నాకు అవకాశమివ్వండి .

**మేడమ్ స్పీకర్**ః దయచేసి కూర్చోండి నరసింహయ్య గారూ, 9.30 తరువాత ఓన్లీ సింగిల్ సప్లిమెంటరీస్ మాత్రమే అలౌ చేయబడతాయి.

**శ్రీ నోముల నర్సింహయ్య**ః నా నియోజకవర్గానికి సంబంధించిన సమస్య మేడమ్. నాకు అవకాశం ఇవ్వండి.నా నియోజకవర్గంలో ప్రజలు చస్తున్నారు.

**మేడమ్ స్పీకర్**ః నరసింహయ్య గారూ ప్లీజ్ కూర్చోండి-----

(ఈ దశలో శ్రీ నరసింహయ్య గారు తమ చేతుల్లో వున్న కాగితాలను చించి వేసిన అనంతరం తమ పార్టీ సభ్యులైన శ్రీ సున్నం రాజయ్య గారితో పాటు స్పీకర్ పోడియమ్ వైపుకు వెళ్లారు)

**మేడమ్ స్పీకర్**ః పార్టీ ఫ్లోర్ లీడర్ అయివుండీ అలా చేస్తారేమిటి? హౌస్‌లో ఎలా నడచుకోవాలో నేర్చుకోండి. ముందు మీరు వెళ్లి మీ సీట్లలో కూర్చొండి.

**(శ్రీ నోముల నరసింహయ్య మరియు శ్రీ సున్నం రాజయ్య గారలు తమ స్థానాలకు వెళ్లారు )**

## మెదక్ జిల్లాలో సింగూరు ప్రాజెక్టు క్రింద మునిగిపోయిన భూములకు నష్టపరిహారం చెల్లింపు

ప్రశ్న నెం **.40(1621)**

సర్వశ్రీ సి .ముత్యం రెడ్డి, కె..కోటేశ్వరరావు, రమేష్‌రాథోడ్, గద్దె బాబూరావు, కె.జయరాం(సింగనమల), సీతంశెట్టి వెంకటేశ్వరరావు, ఆర్‌పి.భంజదేవ్, డి.వి. బాలవర్ధన్‌రావు, ఎంవివి.సత్యనారాయణ, పి.కిష్టారెడ్డి (నారాయణఖేడ్), ఎ.విఠల్‌రెడ్డి

(రామాయంపేట్)---	గౌరవనీయులైన భారీ, మధ్య తరహా సాగునీటి శాఖా మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) సింగూరు ప్రాజెక్టు క్రింద మెదక్ జిల్లాలోని 69 గ్రామాల్లో ముంపుకు గురై 43 వేల ఎకరాలను కోల్పోయిన గ్రామస్తులకు నష్టపరిహారం చెల్లించని మాట వాస్తవమేనా?
ఆ) అయితే ఆ గ్రామస్తులకు నష్టపరిహారాన్ని చెల్లించే విషయాన్ని ప్రభుత్వం పరిశీలిస్తుందా?

**భారీ, మధ్య తరహా సాగునీటి శాఖా మంత్రి( శ్రీ ఎం .వెంకటేశ్వరరావు):**

అ) సింగూరు ప్రాజెక్టు క్రింద ముంపుకు గురైన 69 గ్రామాల్లోని 34,433.20 ఎకరాల విస్తీర్ణానికి భూసేకరణ కోసం నష్టపరిహారంగా రూ. 42.26కోట్ల మొత్తాన్ని చెల్లించడమైనది. ఇంతేగాకుండా సింగూరు ప్రాజెక్టు క్రింద ముంపుకు గురైన 6717 కట్టడాల కోసం నష్టపరిహారంగా రూ.9.554కోట్ల మొత్తాన్ని చెల్లించడమైనది.
ఆ) మిగిలిన మొత్తాన్ని చెల్లించడమవుతుంది.

**శ్రీ సి .ముత్యంరెడ్డిః** అధ్యక్షా, 69 గ్రామాలకు నష్టపరిహారం ఎంత చెల్లించబడింది, ఆ చెల్లించవలసిన మొత్తాన్ని ఎప్పటిలోగా చెల్లిస్తారు? ఈ విషయమై కోర్టులలో ఏవైనా కేసులు పెండింగులో వున్నాయా? హైదరాబాదు వాస్తవ్యులు మాత్రం మంజీరా నీరు త్రాగుతున్నారు. అక్కడి రైతులకు మాత్రం అన్యాయం జరుగుతోంది. కాబట్టి ఆ డబ్బు ఎప్పటిలోగా చెల్లిస్తారో చెప్పాలని కోరుతున్నాను.

**(సి.పి.ఐ.ఎం . సభ్యుల నుండి అంతరాయం )**

**మేడమ్ స్పీకర్:** క్వశ్చన్ అవర్ ఐపోయింది. జీరో అవర్ తీసుకుందాము.

( శ్రీ నోముల నర్సింహయ్యచే అంతరాయం)

ఉ 9.50

9.30 తర్వాత సింగిల్ సప్లిమెంటరీస్‌ను ఎలా చేయాలనుకున్నపుడు ఫస్ట్ సిగ్నటరీస్ ఎవరైతే వుంటారో వారికి సింగిల్ సప్లిమెంటరీస్ అడగడానికి అవకాశం ఇవ్వడం జరుగుతుంది. 9.30 తర్వాత సింగిల్ సప్లిమెంటరీస్‌కు సంబంధించి ఫస్ట్ సిగ్నటరీస్ ఎవరైతే వున్నారో వారు సింగిల్ సప్లిమెంటరీస్ అడగడం, సంబంధిత శాఖా మంత్రిగారు సమాధానం చెప్పడం జరుగుతోంది. అదేవిధంగా ఈ ప్రశ్నకు సంబంధించి మెడికల్ అండ్ హెల్త్ మినిస్టర్‌గారు రిప్లై ఇచ్చిన తర్వాత ఫస్ట్ సిగ్నటరీస్‌కు సింగిల్ సప్లిమెంటరీస్ అడగడానికి అవకాశం ఇవ్వడం జరిగింది, వారు అడిగారు, మంత్రిగారు రిప్లై కూడా ఇచ్చారు. ఇంకా ఆ విషయంపై మిగిలిన సభ్యులు మాట్లాడాలనుకుంటే డిమాండ్స్ వస్తున్నాయి, అందులో మాట్లాడవచ్చు . అంతేగాని ఈవిధంగా హౌస్‌లో పేపర్లు చింపివేయడం మంచి పద్ధతి కాదు. ఇక జీరో అవర్‌ను టేకప్ చేద్దాం .

శ్రీ నోముల నర్సింహయ్యః అధ్యక్షా, వాళ్లంతా హౌస్ సమయాన్ని వృథా చేస్తున్నా ఏమీ అనరు, మావరకు వచ్చేసరికి మాట్లాడడానికి అవకాశం ఇవ్వరు. ఇది చాలా అన్యాయం అధ్యక్షా, దీనికి సంబంధించి మేము ప్రొటెస్ట్ చేస్తాం, మాకు అవకాశం ఇవ్వండి.

మేడమ్ స్పీకర్: ఇరిగేషన్ మినిష్టర్‌గారూ, ముత్యం రెడ్డిగారు అడిగిన విషయానికి సంబంధించి సమాధానం చెప్పండి.

శ్రీ మండవ వెంకటేశ్వరరావు: అధ్యక్షా, సింగూరు లైనింగ్ కండక్ట్ చేయడం కోసం సంబంధించి డబ్బులు పే చేయవలసివుంది. ఇ.పి.లు ఫైల్ చేసిన వాటికి సంబంధించి సుమారు రూ. 5.15 కోట్లు పేమెంటు చేయవలసివుంటుంది. ముంపుకు గురైన గ్రామాల వారికి రూ.2కోట్లు రిలీజ్ చేయవలసిన అవసరం వుంది. అదేవిధంగా కోర్టులో వివిధ స్థాయిల్లో వున్న కేసులకు సంబంధించి .........

(సి.పి.ఐ.ఎం . సభ్యుల నుంచి అంతరాయం)

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, మేము ప్రొటెస్ట్ చేస్తాం, మాకు అవకాశం ఇవ్వండి.

మేడమ్ స్పీకర్: ప్రొటెస్ట్ చేస్తారా? ఓ.కె. చేయండి.

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, ఆరోగ్య విషయానికి సంబంధించి ' వైద్యో నారాయణో హరి:' అంటారు గాని మా నియోజకవర్గంలో ప్రజలంతా వ్యాధుల బారినపడి హరీ అంటున్నారు. నా నియోజకవర్గంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల గురించి చెప్పుకోవడానికి నాకు అవకాశం ఇవ్వనందుకు, మంత్రిగారు సరైన సమాధానం ఇవ్వనందుకు నిరసన తెలియజేస్తూ మా పార్టీ తరపున మేము వాకౌట్ చేస్తున్నాం .

(సిపిఐ-ఎం పార్టీ సభ్యులు శ్రీ నోముల నర్సింహయ్య మరియు సున్నం రాజయ్యలు సభ నుంచి వాకౌట్ చేశారు.)

MADAM SPEAKER: It is not correct on your part, Mr. Narasimhaiah.

SRI P. ASHOK GAJAPATHI RAJU: Madam, I am on a point of order.

MADAM SPEAKER: What is your point of order?

SRI P. ASHOK GAJAPATHI RAJU: Madam Speaker, Narasimhaiah garu has cast as persons on the Chair. You are the represent this august House. Besides rules and procedure they have been given ample time at every stage. The parties are given time according to the strength they have in the House.Very generously you have given so much of time even yesterday and day before yesterday and at any time and such a Member who is beneficiary of your generosity cast aspersons on you and the august House. This is my point of order. He should not misuse your generosity. He should be hauled up for the contempt of this august House.

MADAM SPEAKER: Now, let us go to Zero-Hour.

## జీరో అవర్

**శ్రీ పి.గోవర్థన్‌రెడ్డి(మన్‌గోడ్):** అధ్యక్షా, నిన్న ముఖ్యమంత్రిగారు గవర్నర్ ప్రసంగంపై ఉపన్యాసం ఇస్తూ చాలా గట్టిగా చెప్పారు I will root out corruption అని. కరప్షన్‌ను చాలా తీవ్రంగా అణచివేస్తామని, పారదర్శకత వుంటుందని చాలా గొప్పగా

బ్రహ్మాండంగా చెప్పారు. మేము చాలా సంతోషించాం, కనీసం ఇప్పటి నుంచైనా ఆయన ఆవిధంగా వుంటారని. కాని ఈరోజు 'వార్త' దినపత్రికలో ''వాములు మేస్తున్న స్వాములు – సి.ఎం . పేషియా, మజాకా '' అనే పెద్ద క్యాప్షన్‌తో వార్త వచ్చింది. ఈ పత్రికలో ఒక ఐదు అంతస్తుల బిల్డింగును చూపిస్తూ ఒక చిత్రాన్ని కూడా వేశారు. దీని సంగతేమిటి? ముఖ్యమంత్రిగారి పేషీలో పని చేస్తున్న ఒక జాయింట్ సెక్రటరీగారు మూడు చోట్ల గవర్నమెంట్ స్థలాలను సంపాదించారు. ఒకటి నానక్‌రామ్‌గూడాలో, రెండవది జూబ్లిహిల్స్‌లో, మూడవది నవనిర్మాణ్ నగర్‌లో. నవనిర్మాణ్ నగర్‌లో వున్న స్థలంలో అతను ఒక బిల్డింగును కడుతున్నారు. అ బిల్డింగ్ ఒకవైపునుంచి చూస్తే మూడంతస్తులు, మరొక వైపు నుంచి చూస్తే నాలుగంతస్తులు, ఇంకొక వైపు నుంచి ఐదంస్తులు కనిపిస్తుంది. దీన్నిబట్టి చూస్తే అతనికి ముఖ్యమంత్రిగారి పేషీలో ఎంత పెద్ద ఇనుఫ్లుయన్స్ వుందో అర్థం అవుతోంది. ఇంతకుముందు కూడా గతంలో ఎన్నోసార్లు అవినీతి గురించి పత్రికల్లో వచ్చింది. ముఖ్యమంత్రిగారు కూడా కొన్నికొన్ని చర్యలు తీసుకున్నారు. ఈ జాయింట్ సెక్రటరీకి చెందిన వారు తిరుపతి తిరుమల దేవస్థానంలో దైవ దర్శనం, వసతి కావాలనుకునే వారి దగ్గర నుంచి డబ్బులు తీసుకోవడం, లేదా సిఫారసు లెటర్స్ ఇప్పించడం వంటి పనులు కూడా చేస్తున్నారు. అయితే ఇటీవల ముఖ్యమంత్రిగారు తన పేషీ నుంచి వచ్చిన లెటర్స్‌ను కూడా పట్టించుకోవద్దని టిటిడి అధికార్లకు చెప్పడం జరిగింది. మరి అతను ఏవిధంగా మేనేజ్ చేస్తున్నాడో అర్ధం కావడం లేదు.

ఆర్ అండ్ బి డిపార్టుమెంటుకు చెందిన ఒక ఇ.ఇ. అవినీతి ఆరోపణల మీద సస్పెండ్ అయ్యారు. ..........

(అధికార పార్టీ సభ్యులు నుంచి అంతరాయం)

MADAM SPEAKER: I am not allowing. It will not go on record. I am not allowing. It will not go on record. Without giving notice you cannot mention like this. I am expunging from the records.

శ్రీ పి. గోవర్ధన్‌రెడ్డిః ఏవిధంగా అధికార దుర్వినియోగం జరుగుతోందో చూడండి...........

MADAM SPEAKER: It will not go on record. Without giving notice how can you mention names?

SRI P. ASHOK GAJAPATHI RAJU: Madam Speaker, Zero-Hour is governed by a bulletin issued by the Hon'ble Speaker on 15th February, 1998. The fifth point in the bulletin is that 'no allegation of defamatory or incriminatory nature shall be permitted to be raised during Zero-Hour either with or without prior notice'. Besides this the Hon'ble Member is mentioning in the Zero-Hour.

(Interruptions)

I am referring to the bulletin issued by the Legislature. This has been governing the Zero-Hour from 1998 onwards.

ఉ.10.00

The Hon'ble Member has raised precisely an issue that is not normally raised during Zero-Hour and permitted during Zero-Hour. However, we have made a note of it and this Government will do every thing in its power to stamp out corruption. The basic idea of this bulletin is not to raise issues where people cannot defend themselves here because it is unfair. At any rate, this Government will not protect anybody who is corrupt.

డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డిః మా మెంబర్ రెయిజ్ చేసిన విషయం అవినీతి గురించి. ఛీఫ్ మినిస్టరు గారి ఆఫీసులో ఒక చిన్న సారువారు అవినీతి ద్వారా పెద్ద పెద్ద భవనాలుకట్టిస్తున్నారనే దానికి సంబంధించిన విషయం, ఫోటోలతో సహా ప్రజెంట్ చేయడం

జరిగింది. ఈ విషయాన్ని జీరో అవర్‌లో రెయిజ్ చేయడం జరిగింది. జీరో అవర్‌లో Anything that is agitating the public mind can be raised without any problem during Zero-Hour and also he is not a Member of the House. ఒకవేళ చిన్నసారు వారు హౌస్‌లో మెంబర్ అయితే నోటీసు ఇవ్వాలి కాని అదర్‌వైజ్ ఇవ్వవలసిన అవసరం లేదు. Any matter of urgent public importance which is agitating the mind of the people రెయిజ్ చేయాలని అనుకుంటే మంత్రివర్గానికో, మంత్రివర్గ సభ్యులకో కరప్షన్ అనేది పబ్లిక్ ఇష్యూ కానేకాదని, పబ్లిక్ దీని గురించి మరచిపోయారని అనుకుంటే నాకు తెలియదు. he will have to be given the opportunity to raise the matter and the Minister or Government or even the Chair cannot stop it. Please consider.

SR P. ASHOK GAJAPATHI RAJU: Madam, I will just read out the bulletin which you have issued on 15th November, 1998. All the Hon'ble Members are informed that the Hon'ble Speaker has made the following guidelines for making Zero-Hour mention during the meetings of the Assembly.

SR P. ASHOK GAJAPATHI RAJU: Madam, I will just read out the bulletin which you have issued on 15th November, 1998. All the Hon'ble Members are informed that the Hon'ble Speaker has made the following guidelines for making Zero-Hour mention during the meetings of the Assembly.

(Interruptions)

MADAM SPEAKER: What is the page number?

SRI P. ASHOK GAJAPATHI RAJU: This is the bulletin issued by the Legislature Office on 15th February, 1998 issuing guidelines for making Zero-Hour mention. All the Hon'ble Members are informed that the Hon'ble Speaker has made the following guidelines for making Zero-Hour mention during the meetings of the Assembly starting from 16.11.1998.

1. A Member desiring to make a mention during Zero-Hour should communicate the gist of the mention to the Speaker before half-an-hour of the commencefment of the Sitting and obtain her consent thereof.

2. The text approved by the Speaker will go on record.

3. One Member from each political party or group will be permitted to make a mention daily which shall be of three minutes' duration.

4. No Member shall be permitted in support of any mention.

5. No allegation of defamatory or incriminatory nature shall be permitted during Zero-Hour either with or without prior notice.

6. Only the matters of utmost public importance where a Member could not raise by giving proper notice under rules, shall only be allowed during Zero-Hour.

7. The duration of Zero-Hour shall be 30 minutes.

This has been the ruling and the guidelines issued by the Chair. Here, the Leader of the Opposition is bringing his own matter. It is erroneous that he has brought it. We are not against discussion on corruption. Anybody who is corrupt ought to be hung. Let us not confuse the issues. The idea is let us behave good parliamentarians. Is this parliamentary practice? Are we adhering to the parliamentary practices? Let us be good parliamentarians and let us behave as good parliamentarians.

శ్రీ జక్కంపూడి రామ మోహన్‌రావు(కడియం): ఈ కరప్షన్ గురించి ఏమిటి?

(అంతరాయం)

శ్రీ పి.అశోక్ గజపతి రాజు: ఈజ్ దిస్ పార్లమెంటరీ ప్రాక్టీస్? ఒక పత్రిక ప్రచురించిన దానిలో నిజం ఏమిటి? నిజం లేనిదెంత? అది తెలుసుకోకుండా ఇక్కడ పత్రికలో ప్రకటించారని, ప్రభుత్వం అవినీతిని ప్రోత్సహిస్తుందని అభాండం వేయడం న్యాయం కాదని తమ ద్వారా గౌరవ సభకు తెలియచేస్తున్నాను. జీరో అవర్‌లో రెయిజ్ చేశారు కాబట్టి నోట్ చేసుకున్నాను.

(అంతరాయం)

మేము నోట్ చేసుకున్నాము. తమరు ఇచ్చిన రూలింగ్‌లోని, గైడ్‌లైన్సును ఉల్లంఘించలేము. మేము పార్లమెంటేరియన్స్ కనుక నోట్ చేసుకున్నాము. మూడు రోజులలో ప్రభుత్వం తీసుకున్న చర్య గౌరవసభ్యులకు తెలియపరచాలి. అదే విధంగా పాటిచి మూడు రోజులలో ఖచ్చితంగా గౌరవసభ్యులు లేవనెత్తిన విషయం ఖచ్చితంగా తెలియపరుస్తామని తమరి ద్వారా గౌరవ సభకు తెలియచేస్తున్నాను. నా తరఫున ఒక అప్పీల్ Let us behave as good parliamentarians. Whatever the Hon'ble Member has said withinthree minutes has been noted and that will be acted upon.

మేము నోట్ చేసుకున్నాము. తమరు ఇచ్చిన రూలింగ్‌లోని, గైడ్‌లైన్సును ఉల్లంఘించలేము. మేము పార్లమెంటేరియన్స్ కనుక నోట్ చేసుకున్నాము. మూడు రోజులలో ప్రభుత్వం తీసుకున్న చర్య గౌరవసభ్యులకు తెలియపరచాలి. అదే విధంగా పాటిచి మూడు రోజులలో ఖచ్చితంగా గౌరవసభ్యులు లేవనెత్తిన విషయం ఖచ్చితంగా తెలియపరుస్తామని తమరి ద్వారా గౌరవ సభకు తెలియచేస్తున్నాను. నా తరఫున ఒక అప్పీల్ Let us behave as good parliamentarians. Whatever the Hon'ble Member has said withinthree minutes has been noted and that will be acted upon.

(Interruptions by Congress Members )

మేడమ్ స్పీకర్: మంత్రిగారు నోట్ చేసుకోవడం జరిగింది.

శ్రీ పి.గోవర్ధన్ రెడ్డి: నేను చెప్పింది 1, 2 మాత్రమే. ఐ విల్ ఫినిష్ ఇట్ ఇన్ ఫైవ్ మినిట్స్. ఒక ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సస్పెండ్ అయి మరల పోస్టింగ్ అయ్యాడు ఆర్ అండ్ బి జనరల్‌గా. అతను ఆ ఇంటి దగ్గర కాపలా ఉండి, ఆ ఇల్లు కట్టిస్తున్నాడు . అంతే కాకుండా ఆ ఇంటికి రోడ్డు కావాలని ఒక స్కూల్ గోడను కూలగొట్టి మట్టి రోడ్డు నిర్మిస్తున్నారు.

మేడమ్ స్పీకర్: మీ ఇన్ఫర్మేషన్ పంపించండి.

శ్రీ పి.గోవర్ధన్ రెడ్డి: ఆయన హైకోర్టుకు వెళ్లి స్టే తెచ్చుకున్నాడు. అతని స్వంత ఊరు అనంతపూర్. అనంతపూర్ నుంచి బెంగుళూరుకు ఒక ఆప్టిక్ ఫైబర్ లైన్ వేస్తూంటే..................

(అంతరాయం)

అతని పేరు ఆర్.లక్ష్మీ నారాయణ. I have authenticated information.

మేడమ్ స్పీకర్: పంపించండి. గోవర్ధన్ రెడ్డిగారు, పంపించండి. ప్రేమ్‌సింగ్ రాథోడ్.

శ్రీ జక్కంపూడి రామమోహన్ రావు: ఆయన కంప్లీట్ చేయలేదు. పూర్తి చేయనివ్వండి.

(అంతరాయం)

SRI PREMSINGH RATHORE: On 13th February of this year

(ఈ దశలో శ్రీ పి.గోవర్ధన్ రెడ్డిగారు పోడియం దగ్గరకు వెళ్లారు.)

మేడమ్ స్పీకర్: చెప్పారు కదా. మీరు వింటే బాగుండేది. మినిస్టర్ ఫర్ రెవిన్యూ టోల్డ్. మీరు వెళ్లి మీ సీటులో కూర్చోండి.

(శ్రీ పి.గోవర్ధన్ రెడ్డి తమ స్థానంలోకి తిరిగివెళ్లి కూర్చున్నారు.)

శ్రీ పి.అశోక్ గజపతి రాజు: తమరి ద్వారా గౌరవ సభ్యులకు చెప్పాను. పత్రికలలో ఏవో ప్రచురిస్తారు. నిజం ఉండవచ్చు. నిజానికి చాలా దూరమైన విషయాలు కూడా ఉండవచ్చు. మీరు మూడు నిమిషాలలో ఏమి చెప్పారో, అవి నోట్ చేసుకున్నాము. దాని పైన ఖచ్చితంగా చర్య తీసుకుంటామని చెప్పాను. కరప్షన్ గురించి డిస్కషన్ చేయాలంటే ఇంకో ఫార్మ్‌లో అనుమతి ఇస్తే ఖచ్చితంగా డిస్కషన్ చేయవచ్చు. అది వేరే సంగతి. నేను నోట్ చేసుకున్నానని గౌరవ సభకు తెలియచేస్తున్నాను. I have even made an appeal. Irequested them to behave as good parliamentarians.

శ్రీ పి.అశోక్ గజపతి రాజు: తమరి ద్వారా గౌరవ సభ్యులకు చెప్పాను. పత్రికలలో ఏవో ప్రచురిస్తారు. నిజం ఉండవచ్చు. నిజానికి చాలా దూరమైన విషయాలు కూడా ఉండవచ్చు. మీరు మూడు నిమిషాలలో ఏమి చెప్పారో, అవి నోట్ చేసుకున్నాము. దాని పైన ఖచ్చితంగా చర్య తీసుకుంటామని చెప్పాను. కరప్షన్ గురించి డిస్కషన్ చేయాలంటే ఇంకో ఫార్మ్‌లో అనుమతి ఇస్తే ఖచ్చితంగా డిస్కషన్ చేయవచ్చు. అది వేరే సంగతి. నేను నోట్ చేసుకున్నానని గౌరవ సభకు తెలియచేస్తున్నాను. I have even made an appeal. Irequested them to behave as good parliamentarians.

శ్రీ ప్రేమ్ సింగ్ రాథోడ్: ట్రాన్స్‌పోర్ట్ మంత్రిగారికి సంబంధించిన విషయం . ఈ నెల 13వ తేదీనాడు శమీమ్ ట్రావెల్స్ బస్ సికింద్రాబాద్ ప్యారడైజ్ దగ్గర ఓవర్‌లోడ్ తీసుకువెళ్లింది. ఈ బస్సులకు పర్మిట్ ఇవ్వడం ఎందుకంటే.........

ఉ.10.10

جناب پریم سنگھ راٹھوڑ- شمیم ٹراویلس کے بسس جو ٹرانسپورٹ میں چل رہے ہیں وہ صرف Passangers کو لے جانے کے لئے ہوتے ہیں لیکن یہ بسس کرسیاں اور دوسرے اشیاء بس پر رکھ لے جا رہے ہیں- کل شمیم ٹراویلس کی بس ایک الکٹرک Wire کو توڑ کر گھسیٹ کر لے گئی جس کی وجہہ سے راجکمار نامی ایک آدمی مر گیا اور مزید تین زخمی ہوگئے - ان بسس کو صرف Passangers لے جانے کی اجازت ٹرانسپورٹ اتھارٹی والے دیتے ہیں لیکن یہ بسس کے اوپر کرسیاں اور دوسرے چیزیں ڈال کر لے جارہے ہیں- وہ ایک کمشریل بنا لئے ہیں-راجکمار کے چھوٹے چھوٹے بچے ہیں ان کی دیکھ بھال کون کرے گا- اس لئے میں منسٹر صاحب سے درخواست کرتا ہوں کہ ان کے پرمٹ Cancel کردیں -

جناب ٹی دیویندر گوڑ- ابھی پریم سنگھ راٹھوڑ صاحب نے جس تعلق سے کہا ہے میں اس کو نوٹ کرلیاہوں اور متعلقہ منسٹر صاحب کو یہ نوٹ دے دونگا تا کہ وہ کاروائی کریں-

SRI ASADUDDIN OWAISI: Madam Speaker, the issue which I am ging to raise pertains to Sri P.Ashok Gajapathi Raju, Hon'ble Minister for...

MADAM SPEAKER: He is Minister for Revenue.

SRI ASADUDDIN OWAISI: In my mind I feel that he is still Minister for Legislative Affairs.

Madam Speaker, in an English daily yesterday there appeared a news item on Annual Economic Survey, 2001. As long as my good friend, Sri P.Ashok Gajapathi Raju was the Finance Minister for five very very long years, never this sort of things happened. When Hon'ble Chief Minister was the Finance Minister also, this sort of thing never happened. In 1989, when there was a leakage of Budget figures during the Chief Ministership of Sri N.T.Rama Rao, he sacked 31 Ministers including Sri Daggubati Venkateswara Rao. During the period of Sri Marri Channa Reddy also printing press people were suspended in a similar case. Why is it that only during the second year of Sri Y.Ramakrishnudu as Finance Minister the newspaper has published Annual Economic Survey? I want to know Madam Speaker, whether it is right or wrong and whether I am wrong to say that the Finance Minister or his office themselves had leaked this Annual Economic Survey. On this I have given a privilege notice. I request that this sort of activities should be put an end to and this should be stopped. What action is the Government going to take on this? I want to know whether the Hon'ble Chief Minister who claims that he is the rightful successor to the legacy of Sri N.T.Rama Rao would follow his footsteps and sack the concerned Minister or not. Let the Government respond to this.

Madam Speaker, I feel that it is better if another Minister responds to my question because the Hon'ble Finance Minister cannot be a Judge and Executor also. Let another Minister respond. How can this come in the newspapers before it is tabled before this House?

SRI Y.RAMAKRISHNUDU: Madam Speaker, if it is raised in Zero Hour, I will answer some time later. If it is not related to the Zero Hour, I would like to answer the Hon'ble Member who raised this issue, now. First I want a clarification because so far as Zero Hour is concerned, we are following certain proceure.

MADAM SPEAKER: This is Zero Hour.

SRI Y.RAMAKRISHNUDU: If it is raised in the Zero Hour our policy is that we do not answer now. I have noted down. I will give a suitable reply to the Hon'ble Member in writing, later.

SRI ASADUDDIN OWAISI: There is a question of privilege also, Madam Speaker. How can the Annual Economic Survey, without the knowledge and consent of the Finance Minister, go to the newspapers? It amounts to contempt of this august House. How can this be taken so lightly?

MADAM SPEAER: He has noted down. Please resume your seat.

SRI ASADUDDIN OWAISI: Day in and day out the Government talk of parliamentary practices. Just now Hon'ble Minister for Revenue, Sri Ashok Gajapathi Raju spoke about them. This is a breach of privilege. How can this hapapen, Madam Speaker?

శ్రీ సున్నం రాజయ్య : అధ్యక్షా, ఇటీవల గిరిజన కులానికి సంబంధించిన నకిలీ సర్టిఫికెట్స్‌ను నా నియోజకవర్గంలో – దుమ్ముగూడెంలో శ్రీ వీరారెడ్డిగారు(ఎంఆర్‌వొ) మరియు అక్కడ వున్న విఎవొ, ఆర్‌ఐ కలిసి తప్పుడు గా ధృవీకరిస్తూ సర్టిఫికెట్లును ఎ స్‌సిలకు ఇవ్వడం జరిగింది . ఎస్‌టి . కోయలు అని నలుగురికి ఇవ్వడం జరిగింది . మొన్న జరిగిన డిఎస్‌సిలో వారు ఉద్యోగాలు కూడా పొందారు . వారు నక్క అనే కుటుంబానికి చెందినవారు . వారి పేరుతో నాలుగు సర్టిఫికెట్లు తీసుకున్నారు . అందుకు దాదాపు లక్షల రూపాయలు చేతులు మారి, ఎంఆర్‌వొగారు తప్పుడు సర్టిఫికెట్లను ఇవ్వడం జరిగింది . దాని వల్ల గిరిజనులకు అందాల్సిన రిజర్వేషన్ ఉద్యోగాలు పూర్తిగా అందకుండా పోయాయి . సీతారామనగర్‌లో స్థిరపడిన నక్క కుటుంబం నల్లబల్లి అనే గిరిజన గ్రామం కు సబంధించి విఎవొ, ఆర్‌ఐ ధృవీకరించడం జరిగింది . ఈ ఇంటి పేరుగల గిరిజనులలో కులము వారు లేదు . వారి పేర్లు నక్క విజయబాబు, నక్క సెరిమల, నక్క ప్రవీణ, నక్క కృష్ణ అనువారికి సర్టిఫికెట్లు ఎంఆర్‌వొగారు (వీరారెడ్డి ) ఇచ్చారు . వారిని ప్రాసిక్యూట్ చేసి, చట్టప్రకారం చర్య తీసుకోవాలని కోరుతున్నాను . ఇటువంటి నకిలీ సర్టిఫికెట్లు గిరిజనుల పేరుతో ఇతర కులాలకు ఇచ్చిన వారిపై చర్య తీసుకోవాలని మీద్వారా మంత్రిగారిని కోరుచున్నాను .

శ్రీమతి ఎం . మణికుమారి ః గౌరవసభ్యులు చెప్పిన దానిని నోట్ చేసుకున్నాను అధ్యక్షా .

MADAM SPEAKER: Minister for Revenue, do you want to say anything on this?

SRI P.ASHOK GAJAPATHI RAJU: Madam Speaker, you called the Minister for Tribal Welare to respond. We have collective responsibility. So, collectively we will act.

శ్రీ బండారు సత్యానందరావు : అధ్యక్షా, రాష్ట్ర రైతాంగానికి సంబంధించిన ధాన్యం ధర విషయం సివిల్ సప్లయి మినిష్టరుగారి దృష్టికి తీసుకువస్తున్నాను . గత ఖరీఫ్ పంట కాలంలో ఎంటియు, 1001, స్వర్ణమసూరి ,ధర ఫైన్ రైస్ వెరైటీగా గుర్తించింది ప్రభుత్వం . క్వింటాలుకు రు 30 అదనంగా రైతులకు లభించడం జరిగింది . అది 2000 – 2001 సంవత్సరానికి సంబంధించి అమమతి ఇవ్వడం జరిగింది . రబి పంట కాలకానికి సంబంధించి పంట అందిన సమయానికి మార్చి 31 లోగా పంట రాదు . చేతికి అందక పోవడం వల్ల ఆ ధర రాదు . అందుకు కోరేది ఏమిటంటె, రాష్ట్రమంత్రివ ర్యులు కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి రైతుకు మద్దతుధర లభించేలా చూడాలి . మద్దతుధర లేక రైతులు ఇబ్బంధి పడుతున్న పరిస్థితుల్లో ఈ గ్రేడ్‌వన్ వెరైటీ, ఫైన్ వెరైటి – ఈ రెండురకాలకు వచ్చే 2001 – 2002 లో కూడా వచ్చేటట్లుగా మినిష్టరుగారు కృషిచేయాలని గౌరవమినిష్టరుగారిని మీద్వారా కోరుచున్నాను .

డా. ఎన్ . జనార్దన్‌రెడ్డి : గౌరవసభ్యులు చెప్పినదానిని నోట్ చేసుకున్నాను . చర్య తీసుకుంటాము .

SMT. R.SHOBA: Madam Speaker, a foundation stone has been laid for the establishment of autonagar at Madanapalle about nine years ago, but so far there has not been any progress. About 2000 families will be benefited by the establishment of autonagar. Hence, I would request our Hon'ble Minister for Industries to take initiative for this. Thank you, Madam.

SRI K.VIDYADHARA RAO: I have noted down, Madam. I will take necessary action.

శ్రీ గుమ్మడి నర్సయ్య (ఎల్లందు) : మేడమ్, మా నియోజకవర్గంలో తులారామ్ అనే మంచి ప్రాజెక్టు వుంది . దానికి సంబంధించిన ఎస్టిమేట్స్ తయారు చేశారు . డబ్బులు కూడా మంజూరు అయ్యాయి అని చెప్పారు . కారణం ఏమిటంటె, ఫారెస్టు క్లియరెన్సు కేంద్ర ప్రభుత్వం రాలేదనే పేరుతో జాప్యం జరిగింది . ఇప్పుడు ఫారెస్టు క్లియరెన్సు వచ్చింది . కేంద్ర ప్రభుత్వం నుంచి కూడా పర్మిషన్ వచ్చింది . మా జిల్లామినిష్టరుగారు శ్రీ తుమ్మల నాగేశ్వరరావుగారు, ఎం .పి . గారి కృషి వల్ల పర్మిషన్ వచ్చింది .

ఉ. 10.20

అందుకే డబ్బు మంజూరయింది కనుక సత్వరమే పనులు చేపట్టడానికి వీలు ఉంటుంది కనుక పనులు చెయ్యాలని కోరుతున్నాను.

శ్రీ కె.ఇ. ప్రభాకర్: నోట్ చేసుకున్నాను. చర్య తీసుకుంటాము.

SRI K.R.SURESH REDDY: Madam, one clarification.

MADAM SPEAKER: For what?

## ప్రకటన

## కొంతమంది శాసనసభ్యుల అరెస్టు మరియు విడుదల గురించి

1) I am to announce to the House that I have received a message dated 19-2-2001, from the Superintendent of Police, Cuddapah, informing that the followng members were arrested on 19-2-2001

and taken into preventive custody for moving in the polling area without valid permission and they were released on completion of polling:

1. Dr. P.Shankar Rao,
2. Sri P.Kista Reddy,
3. Sri A.Vittal Reddy,
4. Sri B.Narayana Reddy,
5. Sri K.Suryaprathap Reddy,
6. Sri Md. Fareeduddin,
7. Sri S.Raghu Rami Reddy,
8. Sri M.Shivunnaidu,
9. Smt.P.Sabitha,
10. Smt.V.Sunitha Reddy and
11. Sri K.Prabhakara Reddy

2) I am also to announce to the House that Sri N.Varadarajulu Reddy and Sri Baji Reddy Govardhan were arrested while they were moving in the vehicles without any valid permission from the election authorities at 9.00 a.m. on 19-2-2001 at the outskirts of Kalasapadu village.

SRI K.R.SURESH REDDY: Madam Speaker, I would like to draw the attention of the House to something very important...

MADAM SPEAKER: You have given a privilege notice. I will examine it.

Matters posted under rule 304 are postponed.

Now Tea-Break

(The House then adjourned for Tea-Break, at 11.23 a.m. )

## THE HOUSE REASSEMBLED AT 11.00 A.M.
## (HON'BLE SPEAKER IN THE CHAIR)

### 2001 – 2002 సంవత్సరమునకు బడ్జెటు సమర్పణ

ఎన్. రఘువీరా రెడ్డి:– అధ్యక్షా, బడ్జెటు లీక్ అయింది. మా దగ్గర ముందే ఆ పేపర్లు ఉన్నాయి.

(అంతరాయం)

( కాంగ్రెస్ పార్టీ శాసన సభ్యులు బడ్జెట్ లీక్ అయింది అంటూ కొన్ని పత్రాలను సభకు ప్రదర్శించ సాగారు )

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు:- ఈరోజు ఉదయమే అనుకున్నాము. బడ్జెటులో రహస్యాలు ఏమీ లేవు. రాబోయే రోజులలో ఓపెన్‌గానే పెడుతున్నాము. మీరు ఎన్ని మాట్లాడినా ఏమీ కాదు.

SRI Y.RAMAKRISHNUDU: Madam Speaker, Speaker and Hon'ble Members....

(అంతరాయం)

(కాంగ్రెస్ పార్టీ సభ్యులు అంతరాయం కలిగిస్తూ మేము భాష గురించి చెప్పి చెప్పి విసుగు వచ్చింది - తెలుగు భాషకు విలువ లేకుండా చేస్తున్నారు - తెలుగులో చదవమనండి-మేడమ్ మీకూ తెలుగు ఇష్టమే కదా అంటూ మాట్లాడ సాగారు. )